
9లో...

## ఎన్నికల ప్రక్రియలో ఓటరు జాబితా కీలకం

ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

మంగళవారం 02, ఆగష్టు 2022 16 పేజీలు


**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :** సర్పంచులు పోతనే ఉన్నరు.. వస్తనే ఉన్నరు...పైసలు తింటున్నరే తప్ప పనులు చేస్తలేరు. ఎన్నికలైతే చాలు ఓట్ల వేట మొదలు పెడ్తరు. నేను అది చేస్త.. ఇది చేస్తా అంటరు. అన్న మాటలు ఇక ఊర్లో నుంచి వినిపించవు అంటున్నరు ఆఫీసర్లు. గ్రామ పంచాయతీలో అవినీతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెక్‌పెట్టాయి. గ్రామ పంచాయతీ(జిపి) నిధుల వినియోగంలో మరింత పారదర్శకతకు కేంద్ర ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. అవినీతికి తావు లేని విధంగా సర్పంచులు, ఉపసర్పంచులకు డిజిటల్ కీ సంతకాలకు చర్యలు తీసుకుంది.

### పంచాయతీల్లో..

# డిజిటల్ కీ




సర్పంచ్, ఉపసర్పంచ్‌ల ద్వారా అమలు ఆర్థిక సంఘం,సాధారణ నిధులకు వర్తింపు

నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట

2 లో..



2 లో..

### రేషన్ కార్డుల పునరుద్ధరణకు..

# గ్రీన్ సిగ్నల్

గ్రామీణ ప్రాంతాల్లో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలకు తిరిగి రేషన్ కార్డులు అందనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల క్రితం అనర్హులను గుర్తించి రేషన్ కార్డులను రద్దు చేసింది. రద్దయిన వాటి స్థానంలో పునరుద్ధరణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అర్హులుంటే గుర్తించే విధంగా ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో క్షేత్రస్థాయి సర్వే నిర్వహిస్తుంది.

రఘునాథపాలెం, ప్రభాతవార్త

తొలగించిన కార్డుల్లోని చిరునామాల ఆధారంగా తొలుత గ్రామాల్లో వీటిపై కసరత్తు జరుగుతుంది. ప్రతి ఇల్లు సందర్శన, తనిఖీల ఇబ్బందుల దృష్ట్యా రేషన్ దుకాణాల నుంచి డేటా సేకరణకు శ్రీకారం చుట్టారు. ప్రత్యేక బృందం

కుటుంబాల స్థితిగతులపై సర్వే

దుకాణాల నుంచి డేటా సేకరణ

పంచాయతీల్లో జాబితా ప్రదర్శన

## పిడుగుపాటుకు గురికాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్


8లో...






### పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

-నవ లిమిటెడ్ సహకారంతో వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

-ఎస్పీ వినీత్ చేతులమీదుగా నిత్యావసరాలు పంపిణీ

3లో..




# పంచాయతీల్లో డిజిటల్ కీ

**(మొదటి పేజీ తరువాయి..)**

దేశాభివృద్దికి గ్రామాల అభివృద్దే పట్టుకొమ్మలు..ఆయా గ్రామాల అభివృద్దిలో సర్పంచ్, ఉపసర్పంచుల పాత్ర కీలకం.. ఈ పదవులను సొంతం చేసుకున్న వారు గ్రామాభివృద్దే లక్ష్యంగా పనిచేయడం ఉత్తమం.. అవినీతికి ఆస్కారం లేకుండా సరిగా పనిచేస్తేనే పల్లెలు అభివృద్దిబాట పడుతాయి. ఇప్పటికే పంచాయతీల ద్వారా అందించే సేవలను ఆన్‌లైన్ వైపు మళ్లించగా ప్రస్తుతం మరో సంస్కరణకు ప్రభుత్వం సిద్దమైంది. పంచాయతీల్లో నిధులు దుర్వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు సర్పంచ్, ఉపసర్పంచులకు డిజిటల్ కీ ల ద్వారా లావాదేవీలను జరిపేలా కేంద్రం ఉత్వర్వులు జారీ చేయగా రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేసేందుకు సిద్ధమయ్యింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పంచాయతీలకు వచ్చే నిధులు పక్కదారి పట్టకుండా లావాదేవీలన్నీ ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయడంతో పాటు తాజాగా ఈ డిజిటల్ సంతకాల కీ అమలుకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు అన్ని రకాల ఆర్థిక సంఘం నిధులు వినియోగం, బిల్లులు చెల్లింపునకు సర్పంచ్, ఉపసర్పంచ్ డిజిటల్ సంతకం చేసేందుకు గత నెల 27న పంచాయతీరాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారులు ఉమ్మడి జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, ఉపసర్పంచ్ ఆధార్, పాన్ కార్డుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ డిజిటల్ కీలను అందిస్తున్నారు. అదే విధంగా గ్రామ పంచాయతీల్లో తెరిచిన గ్రామపంచాయతీ అకౌంట్ వివరాలను పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టం (పిఎఫ్ఎంఎస్) పోర్టల్‌లో పొందుపరుస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి 15 వ ఆర్థిక సంఘం నిధులు జమకావడం మొదలయ్యింది. డిజిటల్ విధానం వల్ల సర్పంచులకు అకౌంట్ ఫ్రీజింగ్ బాధలు తప్పనున్నాయి. ప్రతి నెల నిధులు జమైనట్లు సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు సమాచారం అందుతుంది. పనులు చేసిన తర్వాత కేంద్రమే నేరుగా నిధులు ఇవ్వాలని నిర్ణయించడంతో సర్పంచుల్లో హర్షం వ్యక్తమవుతోంది. చేపట్టిన అభివృద్ధి పనులను రికార్డు చేసిన తర్వాత వాటి బిల్లులకు సంబంధించిన చెక్కులను అందించే అవకాశం పంచాయతీ కార్యదర్శులకు అప్పగించారు. ఆన్‌లైన్‌లో చెక్కు జారీ అయిన తర్వాత సర్పంచ్, ఉపసర్పంచ్ డిజిటల్ కీతో సంతకాలు చేసి ఒకే చేస్తారు. దీంతో బిల్లు చెల్లింపు సులభతరమవుతుంది. డిజిటల్ కీ కోసం ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. ఏ నిధులనైనా డిజిటల్ కీ సంతకాల ద్వారానే విత్‌డ్రా చేయాల్సి ఉంటుంది. ప్రతి నెల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు గ్రామపంచాయతీలకు అందుతున్నాయి. ఈ నిధుల వ్యయానికి గతంలో సర్పంచులు, ఉపసర్పంచులకు ఉమ్మడి చెక్‌పవర్ విధానం అమలులో ఉంది. దీంతో పలుచోట్ల అక్రమాలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. దీనికి చెక్ పెట్టేందుకు డిజిటల్ కీ విధానం అమలుకు నిర్ణయించారు. ఇప్పటికే ఈ విధానం రెవెన్యూ శాఖలో కొనసాగుతోంది. పంచాయతీల్లో సైతం దీన్ని కొనసాగించేందుకు రెండేళ్ల క్రితమే నిర్ణయించినా కోవిడ్‌తో పాటు పలు ఇతర సమస్యల కారణంగా జాప్యం జరుగుతూ వచ్చిచంది. ప్రస్తుతం ఈ ప్రక్రియను అమల్లోకి తేవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది.

సర్పంచులు, ఉపసర్పంచుల సంతకాల సేకరించి డిజిటల్ కీ తయారు చేసి సర్పంచులు, ఉపసర్పంచులకు అందిస్తారు. ఇది పూర్తవగానే దీనిని అమలు చేయనున్నారు. సర్పంచులు, ఉపసర్పంచులందరికీ డిజిటల్ కీ ఇవ్వడం పూర్తికాగానే ఇప్పటివరకు ఉపయోగించిన ఖాతాలన్నీ డిజిటల్ విధానంలోకి మ్యాపింగ్ చేస్తారు. ఈ డిజిటల్ కీ తయారీ బాధ్యతను ప్రభుత్వం ఓ ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఆర్థిక సంఘం నిధులు, సాధారణ నిధులతో పాటు వివిధ పన్నుల రూపంలో పంచాయతీలకు ప్రతి నెలా ఆదాయం సమకూరుతుంది. గతంలో ఆదాయ, వ్యయాల లెక్కలు అంతంత మాత్రంగానే చూపేవారు. నిధుల వివరాలు ఎవరికీ తెలిసే అవకాశం కూడా ఉండేది కాదు.. ప్రస్తుతం అన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తుండడంతో పాటు కొత్తగా డిజిటల్‌కీ అందుబాటులోకి తెస్తుండడంతో దుర్వినియోగానికి అడ్డుకట్టపడే అవకాశం ఉంది. గతంలో నిధుల వినియోగంలో ఏమైనా అక్రమాలు జరిగితే సంతకాలు ఫోర్జరీ చేశారని ఆరోపిస్తూ పాలకులు తప్పించుకునేవారు. కొన్ని చోట్ల పంచాయతీల తీర్మాణం లేకుండానే నిధులు దుర్వినియోగం చేయడంతో ఆయా గ్రామ పంచాయితీల్లో సర్పంచులు సస్పెండ్‌కు గురికావడం, విచారణను ఎదుర్కోవడం వంటి సమస్యలు ఎదురయ్యేవి. ఈ విషయంలో పరోక్షంగా గ్రామ పంచాయితీ కార్యదర్శులు కూడా వారికి సహకరించేవారు. ప్రస్తుతం ఆ అవకాశం లేకుండా పోయింది. నిధుల దుర్వినియోగానికి చెక్ పడింది. వంద రూపాయలైనా సరే డిజిటల్ కీని ఉపయోగించి తీసుకోవాల్సిందే.

# రేషన్ కార్డుల పునరుద్ధరణకు గ్రీన్ సిగ్నల్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆయా కుటుంబ స్థితిగతులను పరిశీలించి అర్హులని తేలితే రేషన్ కార్డులను పునరుద్ధరిస్తారు. రేషన్ కార్డుల రద్దుకు సంబంధించి ఇటీవల సుప్రీకోర్టు సైతం తప్పు పట్టిన విషయం తెలిసిందే. దీంతో తెలంగాణ ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టి క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ చేపట్టింది. ఇదంతా పూర్తవగానే కొత్తరేషన్ కార్డులుపై కీలక ప్రకటన వెలువడనుంది. గతంలో కార్డుల రద్దుకు ప్రధాన కారణం సాకుగా చూపి చనిపోయిన వారు ప్రభుత్వ ఉద్యోగం పొందినవారు, ఆధార్‌సంఖ్య రెండుసార్లు నమోదైన వారు, గ్రామాన్ని విడిచి వెళ్లిన వారు సైతం ఉన్నారు. వీటితో పాటు నిబంధనలకు మించి భూములున్న వారిని సైతం పరిగణించిన ప్రభుత్వం కార్డులను రద్దు చేసింది. కార్డులు రద్దు చేసే ముందు ఫలానా కారణంగా తొలగిస్తున్నామని కనీసం నోటీసులు జారీచేయలేదు. రద్దు పేరిట ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్న సామెతగా అప్పట్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ప్రస్తుతం మరలా విచారించి నోటీసులు జారీ చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అర్హులను ఎలా గుర్తిస్తారంటే రేషన్ షాపుల ద్వారా వినియోగదారులు చిరునామాను సేకరిస్తారు. రద్దు కాబడిన కార్డు దారులకు తనిఖీ అధికారిని సంప్రదించలేని, గుర్తించలేని వారికి నోటీసుల్ని జారీ చేస్తారు. పోస్టు ద్వారా అట్టి నోటీసుల్ని పంపడంతో పాటు పాన్‌నెంబర్లు, రీవెరిఫికేషన్ పై ప్రచారం గ్రామపంచాయతీ నోటీసు బోర్డులో ఉంచుతారు. ఎవరైనా రేషన్ కార్డు తిరిగి పొందడానికి అర్హులని తేలితే వెంటనే అట్టి వివరాలను నమోదు చేస్తారు. అదే సందర్భంలో రద్దు చేయబడిన కార్డుకు సంబంధించిన కారణాలను కూడా నమోదు చేస్తారు. రేషన్ కార్డు వల్ల ఉపయోగాలను పరిగణనలోకి తీసుకుంటే కేవలం చాల మంది రేషన్ కోసమే అనుకుంటారు. దీనివల్ల చాలా ఉపయోగాలు ఉంటాయని చాలా మందికి తెలియదు. పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకోవడానికి ముందుగా గుర్తొచ్చేది రేషన్‌కార్డు మాత్రమే. ప్రతి పౌరుడు జీవిత బీమా, డ్రైవింగ్ లైసెన్సు, గ్యాస్ సిలిండర్, బ్యాంకు ఖాతాలు, పాన్‌కార్డు కొరకు అవసరం అవుతుంది. ఆదాయపు పన్ను రేట్లు కొత్తగా మొబైల్ కొనుగోలుకు, ఓటరు గుర్తింపు కార్డులకు, ప్రయోజనకరంగా ఉపయోగపడుతుంది. తద్వారా రేషన్ దుకాణాల నుంచి తక్కువ ధరలకు ఆహార సరఫరాలను పొందవచ్చును. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారిక గుర్తింపు పొందిన దీని విలువకు ప్రాధాన్యత ఉంది. ఆగస్టు నెలాఖరు నాటికి కొత్తకార్డులు విడుదల కానున్నాయి.

# గడ్డిమందు తాగి ముగ్గురు మృతి

**తిరుమలాయపాలెం ఆగస్టు 1 ప్రభాతవార్త**







వివిధ కారణాలతో గడ్డి మందు తాగి ముగ్గురు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన జనక రమేష్ (35) ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆదివారం గడ్డిమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. తల్లి ఉప్పలమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పిండిప్రోలు గ్రామాని చెందిన సురబోయిన ప్రశాంత్ (23) డిగ్రీ ఫెయిల్ కావడంతో మనస్థాపానికి గురై ఆదివారం గడ్డిమందు తాగాడు. ఖమ్మంలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. టెంకటి మల్సూర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పాతర్లపాడు గ్రామానికి చెందిన జక్కుల పద్మ (42) గతంలో వ్యవసాయ పనుల నిమిత్తం కిందపడి గాయాలు కావడంతో ఆ నొప్పులు భరించలేక ఆదివారం గడ్డిమందు తాగింది. ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందింది. భర్త పుల్లయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# సహాయం అడిగితే రశీదులు అడుగుతున్నారు

**-ఢిల్లీలో సీఎం .. కబ్జాలో మంత్రులు బిజీ**

**-బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

ఇటీవల గోదావరి వరదల్లో చిక్కుఉని ముంపుకు గురైన గ్రామాలలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్.ప్రవీన్‌కుమార్ సందర్శించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ముంపు గ్రామాల ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. బాధిత ప్రజలకు తక్షణ సాయంగా రూ.10వేల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి పది పైసలు కూడా ఇప్పటివరకు ఇవ్వలేదని విమర్శించారు. ముంపుకు గురైన వారిని లెక్కించే పేరుతో అధికారులు ఇళ్ళు, కరెంటు పన్ను చెల్లించిన రశీదులు చూపించమని అడగడం దారుణమన్నారు. ఊరికి ఊరు వరదల్లో మునిగినప్పుడు రశీదులు ఎక్కడ ఉంటాయని ప్రశ్నించారు. ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం ఉచితంగా ఇస్తామని ప్రకటించి చాలా మందికి ఇవ్వలేదని, అడిగిన వారిని రేషన్‌కార్డు తీసుకువస్తేనే ఇస్తామనడం అన్యాయమన్నారు. గ్రామం మొత్తం కొట్టుకుపోయిన విషయం అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. కేవలం మొక్కుబడిగా మాత్రమే వచ్చి చూసి వెళ్ళిన సీఎం, పేదలను మరిచి వెళ్ళి ఢిల్లీలో తిరుగుతుండగా, మిగిలిన మంత్రులు కబ్జాల్లో మునిగిపోయారని తెలిపారు. పంటనష్టం జరిగిన రైతులను ఆదుకోవడం గురించి ప్రభుత్వానికి నోటమాట రావడం లేదన్నారు. అత్యాధునిక పద్ధతులనుసరించి డ్రాగన్ ఫ్రూట్ పంటను రూ.25లక్షల పెట్టుబడి పెట్టి పండిస్తే, వరదల్లో కొట్టుకుపోతే ఆదుకోవాల్సిన ప్రభుత్వం ముఖం చాటేయడంతో రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టం



జరిగిన రైతులకు భీమా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన సహాయాన్ని వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచితంగా బియ్యం పంపినీ చేశారు. అనంతరం బూర్గంపహాడ్‌లో జరుగుతున్న విఆర్ఏల నిరవధిక సమ్మెకు ఆయన సంఘీభావం తలెఇపారు. బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముంపు ప్రాంతాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. ప్రస్తుతం ఇళ్ళు లేని నిరుపేదలకు బిఎస్పీ శ్రేణులు తోడుగా ఉండి సహాయం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర కామేష్, జిల్లా అధ్యక్షుడు మడకం ప్రసాద్‌దొర, జిల్లా కార్యదర్శి మరియు నియోజకవర్గ ఇంచార్జ్ కే.వీ.రమణ, జిల్లా కార్యదర్శి కేసుపాక వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు ఇర్ప రవికుమార్, మండల అధ్యక్షుడు ఇసంపల్లి నరహరి, జిల్లా ఇంచార్జ్ కామరాజు, ఈసీ మెంబర్ కేసుపాక కృష్ణ, భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షుడు వీరస్వామి, ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు ప్రతాప్, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షుడు నాగుల రవికుమార్, మణుగూరు మండల అధ్యక్షుడు నల్లగట్ల రఘు, అశోపురం మండల అధ్యక్షుడు రంగబాబు, నాయుడు పాల్గొన్నారు.

# ఎస్సై రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

**-వరంగల్ పోలీస్‌కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి**

**వరంగల్ క్రైం, ఆగష్టు 01, ప్రభాతవార్త**

తెలంగాణ పోలీస్ శాఖలో భర్తీ చేయనున్న సబ్ ఇన్స్పెక్టర్ల ఉద్యోగాలకు ఈ నెల 7న నిర్వహించనున్న అర్హత రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాటు చేయాల్సిందింగా వరంగల్ పోలీస్ కమీషనర్ అన్నారు. సొమవారం ఎస్సై అర్హత రాత పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లపై కాజీపేటలోని నిట్ కళాశాలలోని సమావేశ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇన్విజిలేటర్లకు బయోమెట్రిక్ శిక్షణ అందజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడతూ కమీషనరేట్ పరిధిలో మొత్తం 21,550 మంది అభ్యర్ధుల కు 42 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వరంగల్ జిల్లా పరిధిలో 20, హన్మకొండ జిల్లా 16, జనగామ జిల్లా 6 కేంద్రాలు న్నాయని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సమయానికి ఒక గంట ముం దుగానే పరీక్ష కేంద్రానికి రావాలని, పరీక్షకు సంబంధించి నియమ నిబం ధనలు హాల్ టికెట్‌లో పొందుపరిచి ఉంటాయని పరీక్ష గదిలోకి ఎటు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులతో ఇతర వస్తువులను అనుమతిం చరన్నారు. అభ్యర్థులు చేతులకు గోరింటాకు మెహెందీ వంటివి పెట్టుకో వడం వల్ల బయోమెట్రిక్‌లో వేలి ముద్రగా సరిగా వచ్చే అవకాశం ఉందన్నారు.

# శేషుకుమార్‌కు కన్నీటి వీడ్కోలు







ఖమ్మం ప్రభాతవార్త ఆగస్టు 1

ప్రముఖ విద్యావేత్త, బల్లేపల్లిలోని నిర్మల స్కూల్ అధినేత సూరపునేని శేషుకుమార్‌కు సోమవారం దహన సంస్కరణలు ముగిశాయి. శనివారం గుండెపోటుతో ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. శేషుకుమార్ తనయుడు ఆస్ట్రేలియాలో ఉండటం వల్ల తను రాక కోసం భౌతికకాయాన్ని ఇంటి వద్ద ఉంచారు. సోమవారం తెల్లవారుజామున తన కుమారుడు యోగిరామ్ రావటంతో సోమవారం ఉదయం బల్లేపల్లిలోని వైకుంఠధామంలో శేషుకుమార్ అంత్యక్రియలు నిర్వహించారు. కడసారిగా శేషుకుమార్ భౌతికకాయాన్ని చూసేందుకు ఆయన కుటుంబసభ్యులు, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, నగర ప్రముఖులు, అభిమానులు, సన్నిహితులు శ్రేయోభిలాషులు పెద్దఎత్తున తరలివచ్చి ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బల్లేపల్లిలోని నిర్మల స్కూల్ ప్రాంగణం జనంతో నిండిపోయింది. శేషుకుమార్ భౌతిక కాయాన్ని చూసేందుకు వేలాదిమంది తరలివచ్చారు. అశ్రునయనాల నడుమ చివరిసారిగా శేషుకుమార్‌కు కన్నీటి వీడ్కోలు పలికారు. సూరపనేని శేషుకుమార్‌కు ఘన నివాళులు అర్పించిన వారిలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఎమ్మెల్సీ తాతా మధు, సాహిత్య అకాడమీ ఛైర్మన్ గౌరీశంకర్, జెడ్పీ ఛైర్మన్ కమల్‌రాజ్, మేయర్ పునుకొల్లు నీరజ, విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆర్.జె.సి. కృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, ఎంఈవో శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రైవేట్ స్కూల్స్ అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు, కోశాధికారి రమణారావు, పారమిత ప్రసాద రావు, పరంజ్యోతి, భూపాల్రావు, శ్రీనివాసరెడ్డి, ఇన్నారెడ్డి, ఉభయ జిల్లాల ప్రైవేటు విద్యాసంస్థల కరస్పాండెంట్స్ బొమ్మ రాజేశ్వరరావు, జి.కృష్ణ, కాటేపల్లి నవీన్, సాంబశివారెడ్డి, కేసా వీరన్న, సి.హెచ్.ప్రసాద్, వై.వెంకటేశ్వరరావు, నాగేంద్రకుమార్, శ్రీధర్, రవిమారుత్, పార్వతిరెడ్డి, గోపి, రాయల సతీష్, రామచంద్రరావు, అప్పారావు, మతీన్, శ్రీకాంత్, పలు పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, అంత్యక్రియలకు హాజరై నివాళులర్పించారు.

## ప్రేమించి పెళ్లికి నిరాకరించిన యువకునిపై, సహకరించిన మరో ఇద్దరిపై కేసు నమోదు

వైరా,ఆగస్ట్01,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామానికి చెందిన యువతి అదే గ్రామానికి చెందిన బొల్లెపోగు శ్రీకాంత్‌లు గత ఐదు సంవత్సరాలుగా ప్రేమించుకొని సహజీవనం సాగించారు. పెళ్లికి నిరాకరించడంతో యువతి వైరా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. శ్రీకాంత్‌తో పాటు శ్రీకాంత్ స్నేహితులు బొల్లెపోగు రాకేష్, ప్రశాంత్‌లు తనకు ప్రెగ్నెన్సి పోవడానికి కారణమని యువతి తెలిపింది. సోమవారం బాధిత యువతి వైరా ఏసిపి కార్యాలయం ముందు దీక్షకు దిగింది. శ్రీకాంత్ ప్రేమ పేరుతో నన్ను మోసం చేసి సహజీవనం చేసి గర్భవతిని చేశాడని, పెళ్లి చేసుకోమని నిలదీయడంతో రకరకాల మాటలు చెప్పి తప్పించుకున్నాడని, శ్రీకాంత్ స్నేహితులు రాయబారాలు నడిపి పెళ్లి చేసుకుంటాడని చెప్పి నమ్మించారని తెలిపింది. ఓ ప్రజాప్రతినిధి ఒత్తిడితోనే కేసు నమోదు చేయకుండా పోలీసులపై ఒత్తిడి పెరిగిందని తెలిపింది. వైరా ఏసిపి కార్యాలయం ముందు దీక్ష చేస్తున్న యువతి వద్దకు పోలీసులు అక్కడికి వచ్చి న్యాయం చేస్తామని ముగుర్తిపై కేసు నమోదు చేస్తామని చెప్పి యువతిని అక్కడి నుంచి పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. బొల్లెపోగు శ్రీకాంత్, ఆయన మిత్రులు రాకేష్, ప్రశాంత్‌లపై అత్యాచార కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. ఎస్సై వీరప్రసాద్‌ను దీనిపై వివరణ అడుగగా కౌన్సిలింగ్ ఇచ్చామని పెళ్లికి నిరాకరించడంతో ముగ్గురిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



కారేపల్లి, ఆగష్టు 1, ప్రభాతవార్త

ఇల్లందు-ఖమ్మం ప్రదాన రహదారి మార్గంలో గాందీపురం రైల్వే గేటు వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో ఖమ్మం పట్టణం నాయుడు పేటకు చెందిన శివ(30) మృతి చెందాడు. కారేపల్లి ఎస్ఐ కుశకుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఖమ్మం పట్టణం నాయుడుపేటకు చెందిన శివ అనే యువకుడు ఎపి 20 ఎఎం 0654 నెంబర్‌గల వాహనంపై ఖమ్మం నుండి ఇల్లందుకు వస్తున్న క్రమంలో మోటారు సైకిల్ అదుపుతప్పటంతో గాందీనగర్ సమీపంలోగల రైల్వే గేటును ఢీకొట్టాడు. ఈ సంఘటనలో శివ అక్కడికక్కడే మృతి చెందాడు పోలీసులు మృతుడి సెల్‌ఫోన్‌లో ఉన్న నెంబర్ల ఆధారంగా వివరాలు తెలుసుకున్నారు మృతదేహాన్ని ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కారేపల్లి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

తల్లాడ, ఆగష్టు 1, ప్రభాతవార్త



మండల పరిధిలోని పల్లిపాడు క్రాస్‌రోడ్ వద్ద ఆగి ఉన్న తిరువూరు డిపోకు చెందిన ఎపి 16 జడ్ 0165 నెంబర గల బస్సును ద్విచక్ర వాహనం ఢీకొనటంతో బైక్‌పై ప్రయాణిస్తున్న గుర్రాల సీతారామరెడ్డి అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అతని పరిసి ్తతి విషమించటంతో అతనిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### విద్యుత్‌షాక్‌తో దుక్కిటెద్దు మృతి



చంద్రుగొండ, ఆగష్టు 1 - ప్రభాతవార్త:

మండలంలోని రావికంపాడు గ్రామానికి చెందిన చిమట బుచ్చయ్య అనే రైతుకు చెందిన దుక్కిటెద్దు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. రావికంపాడు గ్రామానికి చెందిన చిమట బుచ్చయ్య రైతు వ్యవసాయ పనుల నిమిత్తం అదే గ్రామానికి చెందిన మరో రైతు వద్ద సుమారు రూ.80 వేల విలువ చేసే ఎద్దును కొనుగోలు చేసి మొదటి రోజుగా సోమవారం తన వ్యవసాయ పనులు నిమిత్తం కోసం చేనుకు వెళ్తున్న సమయంలో వేళ్లే దారి పక్కనే ట్రాన్స్‌ఫార్మర్‌కు ఉన్న ఎర్త్‌వైర్‌కు విద్యుత్ సరఫరా కావడంతో అటుగా వెళ్తున్న ఎద్దు కాలుకు తగిలి రైతు కళ్లముందే ఎద్దు చనిపోయింది. ఈ ఏడాది వ్యవసాయ పనులు చేసుకునేందుకు కొనుగోలు చేసిన ఎద్దును విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి బలైపోయిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పూర్వ విద్యార్థుల మానవత్వం



అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త:

అశ్వారావుపేట మండలంలో 2005-06 విద్యా సంవత్సరానికి చెందిన ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం త మానవత్వాన్ని చాటుకున్నారు. గోదావరి వరదల ముంపుకు కూనవరం మండలంలోని పొలిపాక గ్రామానికి చెందిన షేక్ బీబ్జానీకి చెందిన ఇల్లు మునిగిపోయింది. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకూ తమతో కలిసి చదువుకున్న తోటి విద్యార్థిని ఇబ్బందులు గుర్తించిన వారు సేకరించిన రూ.14వేల నగదును ఆమెకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

## బోడ అచ్చాలు మృతి తీరని లోటు

కామేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:

బోడ అచ్చాలు మృతి తీరని లోటు అని మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి,ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య అన్నారు.బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ,రాంరెడ్డి కుటుంబం కొండంత అండగా ఉంటుందన్నారు. పండితాపురం గ్రామంలో ఇటీవల పాముకాటుకు గురై మృతిచెందిన కాంగ్రెస్ నాయకురాలు బోడ అచ్చాలు దశదినకర్మకు సోమవారం హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ కార్యకర్తల కోసం కల్పించిన రూ.2లక్షల ప్రమాద భీమాను వారి కుటుంబ సభ్యులకు అందజేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటూ భరోసా కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో దారావత్ అనురాధ, దిండిగల శబరినాథ్, ఆలోత్ మోహన్, మాలోత్ ప్రేమ్‌కుమార్,బత్తుల సురేష్, బత్తుల రాంబాబు ు పాల్గొన్నారు.

## అమ్మపాలే బిడ్డకు అమృతం

*అంగన్ వాడి టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ*



కామేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:

అమ్మపాలే బిడ్డకు అమృతమని అంగన్ వాడి టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ, ఎఎన్ఎం పాయం ఉషారాణి అన్నారు.హరిజనవాడ అంగన్ వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలపై గర్భిణీలు, బాలింతలకు సోమవారం అవగాహన కల్పించారు.తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు.బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు త్రాగించాలని కోరారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు మంచాల వందన, ఏనూటి పార్వతి, స్వప్న, నోషన్ సింధుజ, తల్లులు ఎల్లబత్తి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

జూలూరుపాడు, ఆగష్టు 1 - ప్రభాతవార్త:

రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ట్రాక్టర్‌ని ద్విచక్రవాహనంపై వస్తున్న వ్యక్తి ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని శంభునిగూడెం గ్రామానికి చెందిన ఈశాల గోపాలరావు (35) కూలీ పనులు నిమిత్తం భార్య పిల్లలతో కలిసి గత కొన్ని నెలలుగా అనంతారం గ్రామంలో ఉంటున్నాడు. పని నిమిత్తం బైక్‌పై వచ్చి ఆదివారం రాత్రి శంభునిగూడెం వెళ్తున్న క్రమంలో రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ట్రాక్టర్‌ని ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలు కావడంతో కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. భార్య రజిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తెలిపారు.




# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం

## -ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్

భద్రాచలం, ప్రభాతవార్త :

వర్షాకాలం మరియు గోదావరి వరదలు కారణంగా మారుమూల ప్రాంతలకు సరియైన రవాణా వసతి సౌకర్యాలు లేని కారణంగా ఐ.టి.డి.ఏ. కార్యాలయానికి అర్జీలు పెట్టుకోవడానికి తక్కువ శాతంలో గిరిజనులు తమ దరఖాస్తులను సమర్పించారని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి(జనరల్) డేవిడ్ రాజ్ అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతం పో ట్రూ అధికారిక పనులపై వెళ్లినందున, దరఖాస్తులను సమర్పించడానికి వచ్చిన గిరిజనుల నుండి సోమవారం నాడు వివిధ గిరిజన గ్రామాల నుండి ఐటీడీఏ కార్యాలయానికి వివిధ స్వయం ఉపాధి పథకాల కొరకు అర్జీలు పెట్టుకోవడానికి వచ్చిన గిరిజనుల నుండి డి డి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవితో కలిసి ఐటీడీఏ సమావేశం మందిరంలో స్వీకరించడం జరిగిందని తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన లబ్ధిదారులకు సాధ్యమైనంత తొందరగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు



అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన అన్నారు. ఎక్కువ శాతం దరఖాస్తులు స్వయం ఉపాధి పథకాల కొరకు మరియు వ్యవసాయం, పోడు భూముల సమస్యలు, పట్టాదారు పాసు పుస్తకాలు, మరియు ట్రై కార్ రుణాలు, అదేవిధంగా త్రీఫేస్ కరెంట్, మోటార్, బోరు బావుల కొరకు దరఖాస్తులు పెట్టుకున్నారని, ముఖ్యంగా గురుకుల పాఠశాల మరియు కళాశాలలో సీట్ కొరకు ఎక్కువ శాతం దరఖాస్తులు వచ్చాయని, కానీ గిరిజన సంక్షేమ శాఖ హైదరాబాద్ ద్వారా ఆన్లైన్‌లో గురుకులం కళాశాల, పాఠశాలల్లో సీట్లు భర్తీ చేస్తున్నందున, ఇప్పుడు దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులకు త్వరలో ప్రభుత్వం నుండి ఏమైనా భర్తీ చేసుకోవచ్చని అనుమతులు వస్తే, మెరిట్ ఆధారంగా తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చేరాలనుకునే విద్యార్థిని, విద్యార్థులకు వెంటనే వారి గ్రామం పరిధిలో ఉన్న ఆశ్రమ పాఠశాల మరియు వసతి గృహాలలో చేరే విధంగా కృషి చేయడం జరిగిందని, అలాగే ఎవరు ఐటిడిఎకు రావద్దని ఆయన అన్నారు. ఐటీడీఏ కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవడానికి వచ్చే గిరిజనులు జీవనోపాధి కొరకు సంబంధించిన దరఖాస్తులను మాత్రమే సమర్పించాలని, అర్హులైన ప్రతి గిరిజనునికి తప్పనిసరిగా ఐటీడీఏ సంక్షేమ పథకాలు, అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం జిసిసి వాణి, ఏపీ ఓ పవర్ అనురాధ, డి.టి.ఆర్.ఓ.ఎఫ్,ఆర్ శ్రీనివాస్, పి.ఎమ్.ఆర్.సి, ఏ.సి.ఎం.ఓ. రమణయ్య, ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ, డీ.ఎస్.ఓ. ప్రభాకర్ రావు, ఎస్.డి.సి. ఇంజనీరింగ్, వైద్య ఆరోగ్యశాఖ విభాగాల నుండి వెంకటేశ్వర్లు, నాగభూషణం, దుర్గయ్య, ప్రసాద్ మరియు ఐటీడీఏ, గురుకులం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఔదార్యం

## -సుమారు 2000 కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ

చర్ల, ప్రభాతవార్త :



భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్య వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీలో భాగంగా చర్ల మండలంలోని గోగుబాక, మామిడిగూడెం, దేకరపల్లి, కుదునూరు, లింగాల, పెద్దపల్లి, కొత్త గట్ల, గొమ్ముగూడెం, మేడి వై కాలనీ, తెగడ, కొత్తపల్లి మరియు లింగాపురం గ్రామాలలో సుమారు 2000 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీలో 1000 కిట్లు జిటిఎస్ఎస్ఎస్ సంస్థ వారి సహకారంతో ఇవ్వగ మిగిలిన 1000 కిట్లు వారి సొంత ఖర్చుతో ప్రజలకు ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబెర్ నల్లపు దుర్గా ప్రసాద్, జడ్పీటీసీ ఇర్ప శాంత, ఎంపీపీ కోదండరామయ్య, ఎమ్‌పీటీసీలు మడకం పద్మజ, కుంజా నాగేశ్వరరావు, ఆదిలక్ష్మి, సర్పంచ్‌లు, జిటిసిసిసి సంస్థ మేనేజర్ రామారావు, చర్ల మండల అధ్యక్షులు ఆవుల విజయ్ భాస్కర్ రెడ్డి, బండారు రాయకృష్ణ, పుల్లారావు, ఇందల రమేష్, వాసు, లంక శ్రీనివాస్, బైరెడ్డి సీతారామారావు, విజయ్ నాయుడు, అలవాలా బాలు, తాటి రామకృష్ణ అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల నడ్డివిరుస్తున్న జీఎస్టీని రద్దు చేయాలి

సారపాక ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం ఉపాధి పనులను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని, ఉపాధి దొరక్కుండా వ్యవసాయ కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కేంద్ర ప్రభుత్వం నిత్యావసర ధరలు, జీఎస్టీని అన్ని నిత్యావసర సరుకులపైన భారం మోపుతూ తీసుకొచ్చిన జీఎస్టీని రద్దు చేయాలని, పెరుగుతున్న ధరలను అరికట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ధర్నా చేసి తహసిల్దార్ భగవాన్‌రెడ్డికు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. జీవో లేక ప్రకారం 600ల మాస్టర్ ఇవ్వాలని పెరుగుతున్న ధరలకు తగ్గట్టుగా వ్యవసాయ కార్మికులకు రేట్లు పెంచాలని, గ్రామాలలో జీవో ప్రకారం మండల అధికారులు డప్పుకు సాటింపు వేసి జీవో ప్రకారం రూ.600లు వేతనం చెల్లించాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి భయ్యా, సీఐటీయూ కన్వీనర్ బర్ల తిరుపతయ్య, ఐద్వా మహిళా సంఘం పాపినేని సరోజిని, తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో డెంటల్ క్యాంపు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::

భద్రాచలం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో హెడ్‌పోస్టు ఆఫీస్ ఎదురుగా ఉన్న స్కూల్‌లో విద్యార్థులకు నోటి పరిశుభ్రతపై అవగాహన, పంటి పరీక్షలుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా.శివరామకృష్ణ వచ్చి పిల్లలకు పంటి పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. అదేవిధంగా సమస్య ఉన్న పిల్లలను తమ ఆసుపత్రికి వచ్చి ఉచిత వైద్యం పొందవచ్చని వివరించారు. అనంతరం వారందరికి పేస్టులు, బ్రెష్‌లు, బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు వీసం వసంతరావు, కార్యదర్శి రమేష్, కోశాధికారి విద్యాసాగర్, ప్రోగ్రాం చైర్మన్ యశోద రాంబాబు, క్లట్ ట్రైనర్ నాగేశ్వరరావు, మహ్మద్ రఫీ, చలపతి, బంధు నరసింహారావు, సానికొమ్ము శంకర్‌రెడ్డి, వందవాసు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతి కుటుంబానికి నష్టపరిహారం అందించాలి

## -ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

భద్రాచలం, ప్రభాతవార్త :



తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో గోదావరి వరద ముంపుకు గురైన 100 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి మాట్లాడుతూ .. గోదావరి వరద ముంపుకు గురైన ప్రతి కుటుంబానికి నష్టపరిహారం అందించే విధంగా జిల్లా యంత్రాంగం ప్రధానంగా జిల్లా కలెక్టర్ కృషి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి ప్రకటించిన తక్షణ సహాయం రూ.10వేలు వెంటనే వరద బాధితులకు అందించాలని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణం ముంపుకు గురికాకుండా గోదావరి కరకట్టను ఎత్తు పెంచి ఇరువైపులా పొడిగించాలని అన్నారు. గోదావరి వరదల కారణంగా జరిగిన నష్టాన్ని పూర్తిస్థాయిలో భర్తీ చేయలేనప్పటికి స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు ముందుకు వచ్చి నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కే.జంగయ్య, చావా రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం.బీ.నర్సా రెడ్డి, పట్టణ నాయకులు గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, సున్నం గంగ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పీ.సంతోష్‌కుమార్, లక్ష్మీకాంత్, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు కుసుమ, యుటిఎఫ్ సీనియర్ నాయకులు పీ.లక్ష్మీనారాయణ, రాజు, తావూరియా, జ్యోతి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు భద్రాద్రి మహిళా మండలి చేయూత

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

వరద బాధితుల కష్టాలను తమ కష్టాలుగా భావించి బాధితులకు మేమున్నాము .. అనే ధైర్యాన్ని కల్పిస్తూ తమకు ఉన్నంతలో ఎదుటి వారికి సహాయం చేస్తూ అనునిత్యం ప్రజామధ్య ఉండి ప్రజల సమస్యలతో పోరాడుతున్న భద్రాద్రి మహిళా మండలి అధ్యక్షురాలు నందూరి అనురాధ ఆధ్వర్యంలో సోమవారం ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో గోదావరి వరదలతో సర్వం కోల్పోయిన వరద బాధితులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. వివరాలలోకి వెళితే .. ఇటీవల సంబవించిన గోదావరి వరదలకు సర్వం కోల్పోయిన ముంపు మండలాల్లోని ప్రజలకు అనేక చోట్ల దాతల నుండి విరాళాలు సేకరించిన వాటితో పాటు వారు కూడా ఆర్థిక స్తోమతను బట్టి బట్టలు, నిత్యావసర వస్తువులు, కూరగాయలు వంటి నిత్యం కుటుంబానికి అవసరమైన వివిధ రకాల వస్తువులను పంపిణీ చేస్తున్నారు. కష్టాల్లో ఉన్న వారి పట్ల భద్రాద్రి మహిళా సంఘం మానవత్వాన్ని చాటుతూ ఆప్యాయతతో బాధితులను పలకరిస్తూ మనోధైర్యం కల్పిస్తున్నారు. భద్రాద్రి మహిళా మండలి సహాయ కార్యక్రమాలు అనేకమందికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు జి.పద్మ, గౌరవ న్యాయ సలహాదారులు సంకా నర్మద, సభ్యులు రాజేశ్వరి, విజయలక్ష్మి, మల్లిక, ప్రభామణి, గాయత్రి, లలితాజ్యోతి, కవితా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# గురుకులంలోని ఎస్టీ విద్యార్థులకు అన్యాయం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

ఇటీవల కాలంలో రాష్ట్ర తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాల జూనియర్ కళాశాలలో జరుగుతున్నటువంటి సీట్ల భర్తీలో ఎస్టీ (కోయ) విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేసిందని టిఏజీఎస్ జిల్లా కార్యదర్శి సరియం కోటేశ్వరరావు ఆరోపించారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన టిఏజీఎస్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో ఒక గ్రూపుకు వచ్చి 40 సీట్లు ఉంటే అందులో 36 సీట్లు లంబాడీ విద్యార్థులకు, 4 సీట్లు ఎస్టీ కోయ విద్యార్థులకు కేటాయించడం సరైంది కాదని అన్నారు. గతంలో అడ్మిషన్‌లుబాగానే ఉన్నాయని, ఇప్పుటు ఎందుకు వారికి ఇలా



ఎక్కువ సీట్లు ఇస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి జిల్లా అంటే గిరిజన ఆదివాసీ జిల్లాలోని, ఆదివాసీలు ఎక్కువగా ఉన్నారని, ఇప్పటికే ఆదివాసీలు చదువులలో, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారని, ఈ విధంగా కేటాయించడంలో ఆదివాసీలను వారి చదువులకు దూరం చేయడమేనని, ఇది రాష్ట్ర ప్రభుత్వ కుట్ర పూరితంగా పన్నాగంగ పొందిందని ఆరోపించారు. కాబట్టి ఈ జిల్లాలో ఆదివాసీ విద్యార్థులకు 30 శాతం, లంబాడీలకు 10 శాతం కేటాయించాలని, ఈ జిల్లాలో ఉన్న ఆదివాసీ గ్రామాలతో పాటు, ముంపుకు గురైన గ్రామాలకు వైద్య సదుపాయం అందుబాటులోకి తీసుకురావాలని, ఈ రోజులలో సీజనల్, డెంగీ, మలేరియా లాంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉందని కావున వైద్య బృందాలను పంపించి తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా చూడాలని ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఏజీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సున్నం గంగా, పట్టణ కార్యదర్శి కుంజా శ్రీను, మడకం సతీష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు - మన బడితో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన



మధిర,ఆగస్టు1, ప్రభాతవార్త :
ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు కనీస సామర్ధ్యాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తొలిమెట్టు అనే ప్రతిష్టాత్మక కార్యక్రమం తీసుకువచ్చి ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ఇవ్వడం జరుగుతోందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు సోమవారం పేర్కొన్నారు. పట్టణంలోని హరిజనవాడ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన మండల స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. కరోనా సమయంలో విద్యా వ్యవస్థలో వచ్చిన ఇబ్బందులు అధిగమించేందుకు ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు కనీస సామర్థ్యాలను పెంచేందుకు ప్రధానంగా 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థుల్లో మౌలిక బాషా గణిత సామర్ద్యాలను పెంచేందుకు తొలిమెట్టు కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గురుకుల పాఠశాలల ఏర్పాటు చేసి ఉన్నత విద్యా విధానం అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు - మన బడి ద్వారా మౌలిక వసతలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మెరుగైన సమాజ నిర్మాణానికి విద్యార్థులు కీలకం అని వారిలో నైపుణ్యం పెంచే బాద్యత ఉపాద్యాయులపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి ప్రభాకర్, పాల్గొన్నారు.




## సిపిఐ జిల్లా మహాసభల గోడ పోస్టర్ ఆవిష్కరణ

మధిర,ఆగస్టు1, ప్రభాతవార్త :



ఈ నెల 5,6,7వ తేదీల్లో వైరాలో జరిగే మహాసభలను సీపీఐ ఖమ్మం జిల్లా 22వ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ మండల పట్టణ కార్యదర్శులు బెజవాడ రవిబాబు, ఊట్ల కొండలరావులు పిలుపునిచ్చారు. సోమవారం మధిరలోని పార్టీ కార్యాలయంలో మహాసభల గోడ పోస్టర్లను సీపీఐ నాయకులతో కలిసి వారు విడుదల చేశారు. కేంద్రంలో,రాష్ట్రంలో అధికారంలో ఉన్న పాలకుల ప్రజావ్యతిరేక విధానాలపై మరిన్ని ప్రజా పోరాటాలు నిర్వహించడానికి సీపీఐ శ్రేణులు సిద్ధం అవుతారని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా సీపీఐ 22వ మహాసభలు వైరాలో ఈ నెల 5,6,7వ తేదీల్లో మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఈ మహాసభను విజయవంతం కోసం సీపీఐ పార్టీ నాయకత్వం, కార్యకర్తలు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు పెరుమలపల్లి ప్రకాష్‌రావు, పంగ శేషగిరిరావు, వుట్ల కామేశ్వరరావు,మంగళగిరి రామానుజన్, తలారి రమేష్, చెరుకూరి వెంకటేశ్వరరావు,ఎస్‌కె కొండ, శిలువేరు శ్రీనివాసరావు,కొండూరి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్‌తో ఓటర్ల జాబితా అనుసందాన ప్రక్రియ షురూ

మధిర,ఆగస్టు1, ప్రభాతవార్త :



ఓటర్ల జాబితాలను ఆధార్ నెంబర్లతో అనుసందానం చేసే కార్యక్రమం మండలంలో ప్రారంభమైందని తహాశీల్దార్ రాంబాబు తెలిపారు. సోమవారం నాయక్ తహాశీల్దార్ కృష్ణ సాగరపు రాజేష్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ.... ఓటర్లు తమ ఆదార్ నెంబర్ ఇవ్వటం తప్పని సరి కాదన్నారు. కొత్త విధానంలో భాగంగా ఇకపై 17ఏళ్ళ వయస్సు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు కోసం ధరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉన్నదన్నారు. ఆదార్ నెంబర్ ఇవ్వలేదన్న కారణంతో ఓటర్ల జాబితా నుంచి ఎవ్వరిపేర్లను తొలగించడం గాని జాబితాలో కొత్తగా పేరును చేర్చడానికి నిరాకరించటం గానఇ చేయకూడదన్నారు. ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా కూడా ఆదార్‌తో ఓటర్ అనుసందానం చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

## విఆర్‌ఏల వంటా వార్పు

కూసుమంచి ఆగస్టు 1 ప్రభాతవార్త

వీఆర్‌ఏలు చేస్తున్న నిరవధిక సమ్మె ఎనిమిదోరోజుకు చేరింది. వీఆర్‌ఏలు 8వ రోజైన సోమవారం వంట, వార్పు చేపట్టారు. కార్యాలయానికి వచ్చిన దరఖాస్తుదారులకు వడ్డించి బాధలను తెలియజేస్తూ నిరసన వ్యక్తం చేశారు. వీఆర్‌ఏలు చేస్తున్న సమ్మెకు తహాశీల్దార్, కార్యాలయ సిబ్బంది సంఘీభావం తెలియజేశారు. వీఆర్‌ఏలు తెలగమల్ల వెంకన్న, దోమల కాంతారావులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన పేస్కేల్, ప్రమోషన్, 55 సంవత్సరాలు నిండిన వీఆర్‌ఏల వారసులకు తక్షణ ఉద్యోగాలు వంటి హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దారా శ్రీను, అన్వర్, రవికుమార్, అనిల్, మహిళా వీఆర్‌ఏలు నాగమణి, సుగుణ, పల్లవి, రంగమ్మ, హసీనా, మరియమ్మ, అనిత, విజయ తదితరులు పాల్గొన్నారు.

## నేరుగా వరి విత్తే విధానం రైతులకు మేలు

కూసుమంచి ఆగస్టు 1 ప్రభాతవార్త

మండలంలోని నేలపట్ల గ్రామంలో మోర్తాల కోటిరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో నేరుగా వరివిత్తే విధానాన్ని మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ విధానం వల్ల కేవలం 8 నుండి 12 కేజీల విత్తనాలు ఎకరానికి సరిపోతాయని తద్వారా విత్తనంపై పెట్టే ఖర్చును తగ్గించుకోవచ్చని, , కూలీల సమస్యను అధిగమించవచ్చని 15 నుంది 20 రోజులు ముందుగా పంటకాలం ముగస్తుందని తెలిపారు. ఈ విధానంగా ద్వారా రూ.5వేల నుండి రూ.7వేల వరకు ఖర్చు తగ్గుతుందని ప్రస్తుత పరిస్థితుల్లో ఈ విధానం అవలంభించటం శ్రేయస్కరం అని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈవో వంశీకృష్ణ రైతులు పాల్గొన్నారు.

## రోడ్డుపై వీఆర్‌ఏల వంటావార్పు

చింతకాని,ఆగస్టు 1, ప్రభాతవార్త :



ఏళ్ళ తరబడి గ్రామాల్లో వెట్టి చాకిరీ చేస్తూ చాలీచాలని జీతాలతో బ్రతుకు జీవనాన్ని కొనసాగిస్తున్నామని ఇక నైనా వేతనాలు పెంచాలని వీఆర్‌ఏలు అసోసియేషన్ అధ్యక్షుడు బి నాగేశ్వరరావు కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. వీఆర్‌ఏలు 8వ రోజు దీక్షలో చింతకాని,ఖమ్మం ప్రధాన రహదారిపై శుక్రవారం వంటావార్పు నిర్వహించారు. శాసనసభ సాక్షిగా కేసీఆర్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల అసోసియేషన్ నాయకులు షేక్ జానీమియా, దామాల రవి, షేక్ కరిముల్లా, స్వరూప, కవిత, షేక్ మీరాసాహెబ్, నాగార్జున రెడ్డి,రమేష్‌రెడ్డి, రాము, ఆయా గ్రామాల వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చింతకాని, ఆగస్టు 1, ప్రభాతవార్త :



ప్రస్తుతం వర్షాకాల తరుణంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో తేల్లూరి శ్రీనివాసరావు సోమవారం పేర్కొన్నారు. తిమ్మినేని పాలెం గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులనుపరిశీలించారు. ఇండ్ల పరిసరాలలో ఉండే టైర్లు, గాబులలో నీరును నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. చెత్త బండిలో మాత్రమే చెత్తను వేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దమ్మాలపాటి శ్రీదేవి, పంచాయితీ కార్యదర్శి కన్నం రాజేష్, అంగన్వాడీ టీచర్లు కుంభ అరుణ,ఆశా కార్యకర్తలు మర్రి మంజుల,కొమ్ము లక్ష్మీ, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ జిల్లా మహాసభలు విజయవంతంచేయాలి

చింతకాని,ఆగస్టు 1, ప్రభాతవార్త :

ఈ నెల 5వ తేదీన వైరాలో జరిగే సీపీఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కోరారు. సోమవారం జన సమీకరణకు పార్టీ కార్యకర్తలు పాల్గొనేలా చూడాలని పార్టీ కార్యదర్శులకు చెప్పారు. ప్రతి ఒకనకరు ఎర్రచొక్క, ఎర్రచీర ధరించి, మహాసభకు తరలిరావాలని అన్నారు. బసవాపురం, కోమట్లగూడెం గ్రామాలలో ప్రచారం చేశారు. జమ్ములు జితేందర్‌రెడ్డి, కొండపర్తి గోవింద రావు, పావులూరి మల్లికార్జున్, అబ్బూరి మహేష్, రాసాల మోహన్ రావు, మార్గం శ్రీను, బద్దల నర్సింహారావు, బొడ్డు కొండలరావు, చిన్నరామిరెడినడ, వేమిరెడ్డి సీతారామిరెడ్డి,జానకిరాములు పాల్గొన్నారు.

## భవిష్యత్ ఎర్రజెండాదే: పొన్నం

చింతకాని,ఆగస్టు 1, ప్రభాతవార్త :

భవిష్యత్ ఎర్రజెండాదేనని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. నాగులవంచలో పార్టీ సభ్యులకు 2రోజుల శిక్షణా తరగతుల్లో మాట్టాడుతూ అంతర్జాతీయంగా పలు దేశాల్లో కమ్యూనిస్టులు తమ ప్రభావాన్ని చూపుతున్నారని, నూతనంగా కొలంబియాలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎర్రజెండాకు ఎదురులేదన్నారు.దేశవ్యాప్తంగా రాబోయే ఎన్నికల్లో కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషించడం ఖాయమన్నారు. బీజేపీ ప్రభుత్వం రంగ సంస్థలను ప్రవేట్ పరంచేసూనత రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు బారీ కుట్ర పన్నుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాల్లోని పేదలు బీజేపీ మనువాద రాజకీయాలను గమనించాలన్నారు. కమ్యూనిస్టులపై ఆదారాలు లేని ఆరోపణలు చేసూనత బూర్జువా పార్టీలు, పత్రికలు విషప్రచారం చేశాయని, భవిష్యత్తులో కూడా దుష్ప్రచారం చేసానతరని వాటిని తిప్పికొట్టేందుకు ప్రతి పార్టీ సభ్యుడు, కార్యకర్త సిద్దంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శిమడిపల్లి గోపాలరావు, తోటకూరి వెంకట నర్సయ్య, కాటబత్తిన వీరబాబు, మునుకుంట్ల సుబ్బారావు, దేశబోయిన ఉపేందర్, మడిపల్లి కిరణ్‌బాబు, పంగా గోపయ్య, డీవైఎఫ్‌ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు భయ్యా బాలాజీ, గడ్డం విజయకుమార్, ఆయా గ్రామాల పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలి



బోనకల్, ఆగస్టు 1, ప్రభాతవార్త :

కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం టీఎస్‌యుటీఎఫ్ కమిటీ ఆద్వర్యంలో కేజీబీవీని సందర్శించింది. సంఘంజిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు మాట్లాడుతూ.కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, మెడికల్ లీవులు మంజూరు చేయాలని, కేర్ టేకర్స్ నియమించాలని, ప్రత్యేక ఎలక్ట్రిషన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలకు ఉదయం 9గంటల నుండి 4:30గంటలకు మార్చుతూ జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో గుగులోత్ రామకృష్ణ, ఎంసీఆర్ చంద్రప్రసాద్, పి గోపాలరావు, సద్దాబాబు, జిల్లా కోటయ్య, వి మురళి, రామకృష్ణ, జి శ్రీనివాస్, కిలారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు



బోనకల్, ఆగస్టు 1, ప్రభాతవార్త :

ఆళ్ళపాడు గ్రామ అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు సర్పంచ్ మర్రి తిరుపతిరావు అద్యక్షతన నిర్వహించారు. అంగన్వాడీ సూపర్‌వైజర్ షేక్ బీజాన్బీ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్నపిల్లలకు వారికి వచ్చేటువంటి పోషక పదార్ధాలు ద్వారా తీసుకొని అమ్మపాలు ఎంతో మేలు సేకరిస్తాయన్నారు. మొదటి 6 నెలల తల్లిపాలు శ్రేయస్కారం. పుట్టిన బిడ్డ నుంచి 6నెలల వరకు తల్లిపాలు అందించడం తప్పనిసరి అని, తల్లిపాలు అందించడంతో భవిష్యత్తులో ఆ పిల్లలకు డయబెటిస్, ఒబేసిటీ లాంటి సమస్యలు తక్కువగా ఉంటాయని, బ్రెస్ట్ ఫీడింగ్ వల్ల చిన్న పిల్లలు వైరస్ బ్యాక్టీరియాతో పోరాడగలిగే రోగ నిరోధక శక్తి పొందగలుగుతారన్నారు. తల్లి, బిడ్డ మధ్య అనుబందాన్ని పెంచేది తల్లిపాలు ఒక్కటే అన్నారు. కూరగాయలు, పండ్లు,పప్పు ధాన్యాలు ప్రోటీన్స్ వంటివి పిల్లలకు చాలా మంచిదన్నారు. బాలింతలకు గుండ్లు, బాలామృతం ప్యాకెట్లు సర్పంచ్ మర్రి తిరుపతిరావు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ, హుస్సెన్‌బీ, గౌరమ్మ, ఆశా కార్యకర్త రత్నకుమారి, బాలింతలు,గర్భిణీలు పాల్గొన్నారు.

## ముర్రుపాలతో బిడ్డకు ఆరోగ్యం

మధిర, ఆగస్టు 1, ప్రభాతవార్త :



పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు త్రాగించాలని తల్లి పాలలో వ్యాధినిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ టి సుజాతకుమారి పేర్కొన్నారు.సోమవారం తల్లి పాల వారోత్సవాలలో భాగంగా మహాదేవపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరిసూనత ర్యాలీ నిర్వహించారు. నవజాత శిశువు 6నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలన్నారు. ఏ విధమైన పానియాలు తాగించకూడదని, 7వ నెల నుండి తల్లి పాలతో పాటు అనుబంద ఆహారం ఇవ్వాలని తల్లులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎడబ్ల్యుటీఎస్ హెచ్ ఉషా, వి శేషకుమారి, ఎస్ కమల, ఎడబ్ల్యుహెచ్ జి దనమ్మలు పాల్గొన్నారు.




# వ్యాపారస్తులు కిన్నెరసాని రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలి

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

*పాల్వంచ, ఆగష్టు 1 - ప్రభాతవార్త:*

కిన్నెరసాని రోడ్డు విస్తరణ పనులను సుమారు రూ.5 కోట్లతో చేపట్టనున్నామని, దీంతో వ్యాపారస్తులు రోడ్డుకు ఇరువైపులా వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేసుకున్నారని, నిబంధనల మేరకు అధికారులు చెప్పిన విధంగా తొలగించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం పాత పాల్వంచలోని తన నివాసంలో వ్యాపారస్తులు, ఆర్అండ్బీ, మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. కిన్నెరసాని రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ దాటి ఉన్న అన్యాక్రాంతాలను వెంటనే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

తొలగించాలన్నారు. నిర్మాణం పూర్తఐన తరువాత సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఆర్అండ్బీ డీఈ నాగేశ్వరరావు, మున్సిపల్ టౌన్ప్లానింగ్ ఆఫీసర్ సత్యనారాయణ, డీఈ మురళి, పెద్దమ్మగుడి డైరెక్టర్లు ఎస్వీఆర్కే ఆచార్యులు, చింతా నాగరాజు, కాంట్రాక్టర్లు సాయిబాబా, శ్రీనివాస్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అశుర్ఖానాల వద్ద సౌకర్యాలు కల్పించాలి

*భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఆగష్టు 1 - ప్రభాతవార్త:*



కలెక్టర్ అనుదీప్కు వినతి పత్రం ఇస్తున్న యాకూబ్పాషా

ఈ నెల 9వ తేదీన పవిత్ర మొహరం పండుగను పురస్కరించుకొని పీరీలను ఏర్పాటు చేసే అశుర్ఖానాల వద్ద సౌకర్యాలు కల్పించాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్పాషా సోమవారం జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. జిల్లా వ్యాప్తంగా 19 మండలాల్లో వక్ఫ్బోర్డు పరిధిలో 76 అశుర్ఖానాలు ఉన్నాయని, కులమతలాల అతీతంగా నిర్వహించుకునే మొహరం పండుగను హిందూ ముస్లీంలు వేడుకగా చేసుకుంటారని, ఈ అశుర్ఖానాల వద్ద శానిటేషన్, అశుర్ఖానాలను నిర్వహిస్తున్న ముతవల్లిలను పిలిచి సమావేశాన్ని నిర్వహించాలని, అక్రమణలకు గురైన అశూర్ఖానాల స్థలాలపై విచారణ జరిపించాలని కోరారు.

## ఘనంగా పోచమ్మతల్లి విగ్రహా ప్రతిష్ట

*పాల్వంచ, ఆగష్టు 1 - ప్రభాతవార్త:*



మున్సిపాలిటీ పరిధిలోని నవభారత్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటైన వెంకటేశ్వర బృందావనం కాలనీలో సోమవారం పోచమ్మతల్లి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. నూతనంగా నిర్మించిన దేవాలయంలో పూజారి కొడమంచిలి రాధాకృష్ణ శిష్యబృందం నేతృత్వంలో గణపతిపూజ, కలషపూజ ప్రతిష్ట, మూర్తులైన పోచమ్మతల్లి, పోతురాజు విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం విశేషహోమాలు, మహాపూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహంకాళి వీరభద్రం, అంబాల శ్రీనివాస్, పీవీ సురేష్, నాగెళ్ల రాజయ్య, దేవులపల్లి శ్రీనివాస్, శంకర్సాధు, కొంపల్లి శ్రీనివాస్, నవభారత్ ఆనంద్లు పాల్గొన్నారు.

## పొలాలు ఉన్న రైతులకు దారి ఇవ్వాలి

*సుజాతనగర్, ఆగష్టు 1 - ప్రభాతవార్త:*

సుజాతనగర్ పంచాయతీలో ఉన్న ప్రతీ వెంచర్ల యజమానులు పొలాలు ఉన్న రైతులకు దారి ఇవ్వాలని ఏఐకేఏఎస్ సుజాతనగర్ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి నరేందర్కు వినతి పత్రాన్ని అందించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న వెంచర్లలో దారిగుండా ధాన్యం బస్తాలు, రైతుల ట్రాక్టర్లు, రైతుల ప్రయోజనాల కోసం ఉపయోగించే దారి ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వెంటనే రైతులకు దారి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉడుముల శ్రీకాంత్, కొండ కృష్ణ, బుల్లేట్ పుల్లయ్య, చల్లగొండ సత్యనారాయణ, వీరస్వామి, వీర్ల ముత్యంలు పాల్గొన్నారు.



## ఈ నెల 4న గుడిపాడు మోక్ష వెంకటేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

*పాల్వంచ, ఆగష్టు 1 - ప్రభాతవార్త:*



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

మున్సిపాలిటీ పరిధిలోని గుడిపాడులో ఉన్న శ్రీ మోక్షవెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి ఈ నెల 4వ తేదీన భూమిపూజ నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఈ శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది. ఇందులో భాగంగా పాత పాల్వంచలోని తన నివాసంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. కాకతీయుల కాలంలో నిర్మించబడిన గుడిపాడు దేవాలయం, పాడుపడి పోవడంతో శ్యామల గోపాలన్ ఎడ్యుకేసన్ సొసైటీ చైర్మన్ నల్లా సురేష్రెడ్డి నిర్మాణానికి రూ.1 కోటి ప్రకటించిన నేపద్యంలో ఈ కార్యక్రమం జరగనుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సురేష్రెడ్డి, ఆలయ ఏఈ మోహన్రావు, కాంట్రాక్టర్ అప్పారావు, ఆలయ పూజారులు గుడవర్తి సంపత్కుమార్, అప్పలాచార్యులు, తోలేటి నగేష్కుమార్, పెద్దమ్మగుడి డైరెక్టర్ ఎస్వీఆర్కే ఆచార్యులు, చింతా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ప్రకటించిన రూ.వెయ్యి కోట్లను వెంటనే ఇవ్వాలి

**- బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్కుమార్**

*పాల్వంచ, ఆగష్టు 1 - ప్రభాతవార్త:*



గోదావరి వరద బాధితులకు రూ.వెయ్యి కోట్లు ప్రకటించి ఇప్పటికే చిల్లిగవ్వ ఇవ్వలేదని, బాధితులకు తినడానికి తిండిలేక నానా నరకయాతన అనుభవిస్తున్నా పాలకులు పట్టించుకోకుండా ఏసీ రూముల్లో హాయిగా సేద తీరుతున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్కుమార్ వ్యాఖ్యానించారు. పాల్వంచ పట్టణ పరిధిలోని పూర్ణ టీ స్టాల్లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. కేసీఆర్ మాటలతో మభ్యపెట్టడమే కానీ హామీలు నెరవేర్చడం లేదని, ఇప్పటికే వరద బాధితులకు అర్ధమైందని అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గూడులేని వారికి ఇల్లు కట్టించేందుకు కృషి చేస్తామని అన్నారు. బీఎస్పీ ఆధ్వర్యంలో నిరుపేదలకు వరద బాధజతులకు సుమారు వెయ్యి మందికి నిత్యావసరాలు అందజేసినట్లు చెప్పారు. ప్రజలు ఇప్పటికీ అష్టకష్టాలు పడుతున్న సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఇతర మంత్రులకు ఇసుమంతైనా స్పందన లేదని, స్థానిక మంత్రి బాధితుల కష్టాలను తీర్చకుండా ఏసీ గదుల్లో ఉంటూ జిల్లా అధికారులను వెంట తిప్పుకుంటున్నారని అన్నారు. వరద బాధితులకు నష్టపరిహారం చెల్లించకంటే బీఎస్పీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్, స్వేరో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకబత్తిని వీరయ్య, హరిబాబు, నాగుల రవికుమార్, మాలోత్ వీరు నాయక్, గుడివాడ రాజేందర్, తలగంపల రవి, అల్లకొండ శరత్లు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్

*భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఆగష్టు 1 - ప్రభాతవార్త:*



75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటుకు డీఆర్డీవో స్టాళ్లు ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలపై పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యార్థులకు మంచిగా ప్రాక్టీస్ చేపించాలని అన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల ప్రధాన అధికారులు పాల్గొన్నారు.

## మాచినేనిపేట తండాలో దోమల నివారణకు చర్యలు

*జూలూరుపాడు, ఆగష్టు 1 - ప్రభాతవార్త:*



మండలంలోని మాచినేనిపేట తండా పంచాయతీలో సోమవారం దోమల నివారణ చరర్యలు చేపట్టారు. అధికారుల ఆదేశాల మేరకు సర్పంచి లావుడ్యా భారతి గత వారం రోజులుగా పారిశుధ్య పనులను నిర్వహించారు. ఇందులోభాగంగా సోమవారం పంచాయతీ పరిధిలోని పెద్దతండా చిన్న తండా, జేత్యాతండా, హరిజనవాడ, గిద్దలగూడెం గ్రామాలతో పాటు రెండు పాఠశాలల్లో దోమల మందు స్ప్రే చేయించారు. కార్యదర్శి సంజీవరెడ్డి, పంచాయతీ సిబ్బంది రమేష్ సునీత, జమున, ఈర్యాలు పాల్గొన్నారు.

## కేజీబీవీని తనిఖీ చేసిన జీసీడీవో

*చంద్రుగొండ, ఆగష్టు 1 - ప్రభాతవార్త:*



మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాన్ని జీసీడీవో అన్నామణి సోమవారం తనిఖీ చేశారు. ఆదివారం గిరిజన విద్యార్థి సంఘం 22వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు స్థానిక కేజీబీవీ నుంచి వంటలు వండించుకొని తీసుకెళ్లారంటూ వాట్సాప్ గ్రూప్లో వచ్చిన ఆధారంగా కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలపై ఆయన విచారణ చేపట్టారు. పూర్తి విచారణ జరిపి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

**- జిల్లా ఎస్పీ వినీత్ .జి**



*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 8వ విడతలోభాగంగా జిల్లా వ్యాప్తంగా ఐదు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ వినీత్ అనానరు. ఎస్పీ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన ఆపరేషన్ ముస్కాన్ బృందాలతో సమావేశమయ్యారు. జూలై 1 నుంచి 31వ తేదీ వరకు నెల రోజుల పాటు నిరంతరాయంగా జరిపిన తనిఖీల్లో 67 మంది బాల కార్మికులను గుర్తించడం జరిగిందని అన్నారు. వీరిలో 55 మంది బాలురు, 12 మంది బాలికలు ఉన్నారు. 54 మంది వర్త కులు, వ్యాపారులపై కేసులు నమోదు చేశామని అన్నారు. ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ లాంటి కార్యక్రమాలతోనే కాకుండా చదువుకు దూరమై వివిధ రకాల పనులు చేసుకుంటూ చిన్న వయసులోనే కష్టాల పాలవుతున్న బాలలను గుర్తించి వివిధ శాఖల సమన్వయంతో వారిని సంరక్షించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేపట్టి వారి భవిష్యత్తును కాపాడాలని కోరారు. ఈసమావేశంలో ఆపరేషన్ ముస్కాన్ నోడల్ ఆఫీసర్‌గా అడిషనల్ ఎస్పీ కేఆర్‌కే ప్రసాద్, ఇంచార్జిగా పనిచేసిన ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, బృందాలను ఆయన అభినందించారు.






## కాకతీయ ప్యాసింజర్ రైలు రాత్రి వేళల్లో పున:ప్రారంభం

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*



మాట్లాడుతున్న కొడమసింహం పాండురంగాచార్యులు

కరోనా తరువాత రద్దైన రైలు సర్వీసులను ఒక్కొక్కటిగా పున:ప్రారంభిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 18వ తేదీ గురువారం నుంచి కాకతీయ ఫాస్ట్ ప్యాసింజర్ రైలు సర్వీసును భద్రాచలం రోడ్ నుంచి రాత్రి వేళల్లో పున:ప్రారంభించనున్నట్లు కొవ్వూరు రైల్వేలైన్ సాధన కమిటీ, సిటిజన్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు కొడమసింహం పాండురంగాచార్యులు తెలిపారు. ఈ మేరకు రైల్వేశాఖా మంత్రికి, అధికారులకు మెయిల్ ద్వారా ధన్యవాదాలు తెలిపినట్లు చెప్పారు. తమ సంఘం ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితమేనని అనానరు. మేదరమెట్ల పురుషోత్తం, కల్లూరి కృష్ణ, సమ్మయ్య, కొండి గణేష్, సతీష్ యాదవ్, హీరామణి, హీరాలాల్ పాసి, సంధ్యా, శిరీష, సోనీ, గాంధీ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

**- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన డీఈవో**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*



పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. తొలిరోజు తెలుగు పరీక్ష జరిగింది. జిల్లాలో మొత్తం తెలుగు పరీక్ష కోసం 843 మంది అభ్యర్థులకు గాను 640 మంది హాజరయ్యారు. 203 మంది గైర్హాజరయ్యారు. జిల్లాలోని మొత్తం 8 సెంటర్లలో పరీక్షలు సజావుగా ముగిసింది. ప్రతీ సెంటర్‌లో సిటింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లను రెండు టీములు ఏర్పాటు చేశారు. అన్ని సెంటర్లలో ప్రశాంతమైన వాతావరణంలో పరీక్ష జరిగింది. 2వ తేదీ హిందీ పరీక్ష రాసే అభ్యర్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని పరీక్షల సహాయ సంచాలకులు మాడుగుల రామేశ్వరరావు తెలిపారు. తొలిరోజు పరీక్షా కేంద్రాలను డీఈవో సోమశేఖరశర్మ తనిఖీ చేశారు. ఇల్లెందు, పాల్వంచ, కొత్తగూడెంలో ఉన్న మూడు కేంద్రాలను ఆయన తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న తీరుపై పలు సూచనలు చేశారు.

## ముంపు గ్రామాల ప్రజలకు నిత్యావసరాలు పంపిణీ

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*




వికాస తరంగిణి, ఛాంబర్‌ఆఫ్ కామర్స్ కొత్తగూడెం సహకారంతో ఎటపాక మండలం కూనవరం మండలంలోని వరద ముంపు గ్రామాల ప్రజలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. గన్నవరం, గౌరీదేవి పేట, పొట్లాయిగూడెం గ్రామాలు గోదావరి వరదల వల్ల తీవ్రంగా నష్టపోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్ ముఖ్య అతిథిగా పాల్గొని వరద బాధితులకు పంపిణీ చేసి మాట్లాడుతూ... ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు ప్రతీ ఒక్కరూ మానవతా దృక్పదంతో తమ వంతు సహాయ సహకారాలు అందించాలని, గతంలో కూడా అనేక సార్లు కొత్తగూడెం ఛాంబర్ ఆఫ్ కామర్స్, వికాస తరంగిణి సభ్యులుసేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సభ్యులు రామకృష్ణ, రమాదేవి, పాల్గొన్నారు.

## యోగా కార్యక్రమాలకు స్టేట్ జడ్జిగా ప్రమీల

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*




నియామక పత్రాన్ని అందజేస్తున్న టీవైఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు

యోగా కార్యక్రమాలకు స్టేట్ జడ్జిగా ప్రమీల నియమితులయ్యారు. లక్ష్మీదేవిపల్లి మండలానికి చెందిన ఆమెను యోగా జడ్జిగా నియమిస్తూ తెలంగాణ యోగాసనం స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్‌రావు, ప్రోగ్రాం ట్రైనర్ కృపాకర్‌లు సర్టిఫికెట్‌ను అందించారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లో ఆమె నియామకం జరిగింది. రాష్ట్రంతో పాటు జిల్లాలో జరిగే యోగా కార్యక్రమాలకు ఆమె న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తారు. ఈ కార్యక్రమంపై రెండు రోజుల శిక్షణా తరగతులు జరిగాయి.

## స్కార్ఫ్‌డే సందర్భంగా అన్నదానం

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*



ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో స్కార్ఫ్‌డే సందర్భంగా ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కార్ఫ్‌లు ధరింపజేసి స్కార్ఫ్‌డే ప్రాధాన్యతను వివరించారు. బస్టాండ్ సెంటర్, రైల్వే స్టేషన్ ఏరియాలో యాచకులకు, దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఐఎస్‌జీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాసీం, జిల్లా ఉపాధ్యక్షుడు నసీం పాషా, మేకల జ్యోతిరాణి, విజయకుమార్, సరస్వతి, కల్యాణి, మాధవి పాల్గొన్నారు.

## బత్తుల కేశవరావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ

*సుజాతనగర్, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*

సుజాతనగర్‌మండల కేంద్రంలో ఎంపీటీసీ బత్తుల మానస మావయ్య బత్తుల కేశవరావు ఇటీవల కాలంలో ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు ఆయనను పరామర్శించారు. ఆయన వెంట సుజాతనగర్ ఎంపీటీసీ బత్తుల మానస, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బాలశౌరి, అల్లాడి నరసింహారావు, గద్దం రాజశేఖర్, వీరాపురం రామలక్ష్మణ్‌రావు, సంగు యాలాద్రి, అజ్మీరా సురేష్‌నాయక్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం

*జూలూరుపాడు, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*

ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని సోమవారం మండల పరిధిలోని మాచినేనిపేట తండాలో సర్పంచ్ దంపతులు లావుడ్యా భారతి, గిరిబాబులు నిర్వహించారు. పంచాయతీ పరిధిలో ఉన్న 32 మంది ఆటో డ్రైవర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. నిరుద్యోగులైన యువకులు కొందరు తమ కుటుంబ పోషణ కోసం ఆటోలు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కే.సంజీవరెడ్డి, ఎంపీటీసీ బానోత్ నీల, ఉప సర్పంచ్ లకావత్ బుజ్జిలు పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

# పేదల ఇండ్లు కూల్చివేతకు ఏడాది

**- సీపీఐ ఆధ్వర్యంలో రైల్వే నిర్వాసితుల వినూత్న నిరసన**

*భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ ఏరియా మేదరబస్తీ కిరోసిన్ బంక్ ఏరియాలో పేదలు నివసిస్తున్న ఇండ్లను కూల్చివేసి నిర్వాసితులు చేసి ఏడాది గడిచిన సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో నిర్వాసితులు సోమవారం వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. కళ్లకు రిబ్బన్లు ధరించి నిర్వాసిత ప్రాంతం నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా మాట్లాడుతూ... రైల్వే స్టేషన్ సమీపంలో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న సుమారు 200 కుటుంబాలను అమానవీయ కోణంలో రైల్వేశాఖ, ప్రభుత్వం రోడ్డుపాలు చేసిందని, కోడి కూయకముందే ఇండ్లను యంత్రాలతో ధ్వంసం చేయడంతో కట్టుబట్టలతో పేదలు రోడ్డుపాలయ్యారన్నారు. తూతూ మంత్రంగా కొద్ది రోజులు పునరావాసం కల్పించి వారిని గాలికి వదిలేశారన్నారు. వీరికి ప్రత్యామ్నాయ గృహాలు ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వ పెద్దలు, అధికార యంత్రాంగం హామీ ఇచ్చి ఏడాది గడుస్తున్నా అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రభుత్వం స్పందించి తక్షణమే బాధిత కుటుంబాలకు ప్రత్యామ్నాయ గృహాలు ఏర్పాటు చేసి పునరావాసం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై.శ్రీనివాసరెడ్డి, మాచర్ల శ్రీనివాస్, నాయకులు సర్వేశ్వరరావు, శ్రీనివాస్, సత్తి చందర్, అనసూర్య, నిశా, పొరెడ్డి శ్రీనివాసరెడ్డి, లలిత, ప్రభాకర్, మోషే, పద్మ, హైమద్, సాయి, లక్ష్మీ, ప్రభావతి, జ్యోతిలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా

# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

**- పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**- ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు01:*

వర్షాలు భారీగా కురిసిన నేపథ్యంలో సీజనల్వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, ప్రజలు సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వాధికారులు సీజనల్ వ్యాధులపట్ల మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరముందని, అవసరమైన అన్నిరకాల చర్యలు తీసుకోవాలన్నారు.



వర్షాకాలం సీజన్లో మలేరియా, డెంగ్యూ, చికెన్గున్యా వంటి వ్యాధులు వ్యాపించే అవకాశముందని, ఇందుకు ప్రధాన కారణమైన దోమల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. దోమలు నిల్వఉండే నీటిలో వేగంగా పెరిగే అవకాశం ఉన్నందున ప్రతిఒక్కరు ఇంటిని పరిశు భ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలకు అదనంగా ప్రతిఒక్కరు తమ ఇండ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే అంశంపై అధికారులు అవగాహన కల్పించాలన్నారు. తమ ఇంటి పరిశుభ్రత, కుటుంబసభ్యుల ఆరోగ్యం కోసం ప్రతిఒక్కరు ప్రత్యేక దృష్టిపెట్టాలని, అప్పుడే అన్ని రకాల సీజనల్వ్యాధులను అరికట్టే అవకాశం కలుగుతుందని తెలిపారు.

# పిడుగుపాటుకు గురికాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలి

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

*భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*

ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ఉన్నప్పుడు పిడుగుపాటుకు గురికాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పిడుగు పాటుకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోస్టర్ను ఆవిష్కరించారు. వాతావరణ సూచనలను గమనించి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతున్నప్పుడు బయట కార్యక్రమాలు వీలైనంత వరకు మానుకోవాలని చెప్పారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతున్నప్పుడు ఇంట్లోనే ఉండాలని, కొలనులు, సదస్సులు, చెరువులు దగ్గర ఉంటే,



వెంటనే వాటికి దూరంగా వెళ్లాలని, రేకు, లోహం కలిగిన నిర్మాణాలకు వీలైనంత దూరంగా ఉండాలని అన్నారు. ఉరుములు శబ్దం వినగానే పొలాల్లో పనిచేసే రైతులు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే వారు పశువుల కాపరులు, గొర్రెల కాపరులు వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు తరలి వెళ్లాలన్నారు. కారు బస్సులలో ప్రయాణించే వారు అన్ని డోర్స్ మూసి ఉంచుకోవాలని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఉండి సురక్షిత ప్రాంతాలకు వెళ్లే వారు అవకాశం లేకుంటే రబ్బర్ చెప్పులు ధరించి చెవులు మూసుకొని తలను నేలకు తగలకుండా మోకాలిపై కూర్చోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సీపీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

*ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 1*



ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి, సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలిస్తూ దరఖాస్తును ఫార్వర్డ్ చేశారు. మధిర మండలం ఇల్లూరు గ్రామస్థులు తమ గ్రామానికి మంజూరైన డబుల్ బెడ్రూమ్ నిర్మాణాలను పూర్తిచేసి అర్హులను ఎంపికచేసి ఇండ్లను అప్పగించాలని కోరగా కలెక్టర్ సంబంధిత తహశీల్దార్, ఇంజనీరింగ్ అధికారులకు చర్యలకై అప్పగించారు. సింగరేణి మండలం గాదెపాడుకు చెందిన సామాజిక



కార్యకర్త రామమూర్తి తమ గ్రామం గాదెపాడు నుంచి గాంధీనగర్ వరకు ఉన్న మట్టిరోడ్డును బి.టి.రోడ్డుగా మార్చాలని కోరగా కలెక్టర్ సంబంధిత పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు తగు చర్యలకై సూచించారు. వేంసూరు మండలం మర్లపాడుకు చెందిన శ్రీనివాస్రెడ్డి, వైరా మండలం గన్నవరం గ్రామానికి చెందిన కె.నాగేశ్వరరావు, మధిర మండలం ఇల్లెందులపాడుకు చెందిన రాజేంద్రప్రసాద్ లు తమతమ భూ సంబంధిత సమస్యపై ఇచ్చిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలకై సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వైరా గ్రామపంచాయతీలో 45 సంవత్సరాలుగా స్వీపర్గా పనిచేసి రిటైర్ అయిన అప్పం ఆనందరావు తనకు రావాల్సిన బకాయిలను ఇప్పించాలని కోరగా స్పందించిన కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారిని వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కల్లూరుకు చెందిన షేక్ మహబూబ్జానీ తన ఇంటి నల్లాను గ్రామపంచాయతీ వారు కట్ చేసినట్లు పునరద్ధరణకు కోరగా జిల్లా పంచాయతీ అధికారిని చర్యలకై ఆదేశించారు. రఘునాథపాలెం గ్రామపంచాయతీ నుండి షేక్ సాహెబ్ తమ గ్రామపంచాయతీ సమావేశాలు, గ్రామసభలు గత 7 నెలల నుండి నిర్వహించటం లేదని దరఖాస్తు ద్వారా తెలుపగా చర్యలకై జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో సమస్యల పరిష్కారానికై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మొగిలి స్నేహలత, ఎన్.మధుసూదన్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి : కలెక్టర్

*భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*



ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ప్రజల నుంచి సమస్యల ధరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో ఎండార్స్ చేసినట్లు చెప్పారు. ప్రజావాణిలో వినికిడి యంత్రం మంజూరు చేయాలని దివ్యాంగుడు చేసిన ధరఖాస్తుపై స్పందించి వినికిడి యంత్రాన్ని దివ్యాంగులకు ఇవ్వాలని సంక్షేమశాఖ అధికారులను ఆదేశించారు. వెంటనే తన చేతులతో వినికిడి యంత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో మధుసూధన్రాజు, జెడ్పీ సీఈవో విద్యాలత, డీఈవో సోమశేఖరశర్మ, డీసీవో వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ అధికారి అర్జున్, రోడ్లు భవనాల శాఖ ఈఈ భీమ్లా, పీఆర్ ఈఈ సుధాకర్లు పాల్గొన్నారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం

**-నవ లిమిటెడ్ సహకారంతో వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ**

**-ఎస్పీ వినీత్ చేతులమీదుగా నిత్యావసరాలు పంపిణీ**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

గోదావరి వరదల వలన తీవ్రంగా నష్టపోయిన పలు కుటుం బాలకు దుమ్ము గూడెం పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరాన్ని



నిర్వహించడంతో నవ లిమిటెడ్ పాల్వంచ వారి ఆర్థిక సహాయంతో బాధిత కుటుంబాలకు జిల్లా ఎస్పీ డా.వినీత్ జీ.చేతులమీదుగా బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. మండల పరిధిలోని కే.రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ముంపు ప్రాంత ప్రజల కోసం ఉచిత వైద్యశిభిరాన్ని డిప్యూటీ డిఎం అండ్ హెచ్వో డా.బాలాజీ నాయక్ దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్లు ప్రారంభించారు. మండల పరిధిలోని సున్నంబట్టి, కాశీనగరం, గంగోలు డబుల్బెడ్రూం ఇండ్లు, ఛత్తీస్ఘడ్ సరిహద్దు గ్రామాలైన ములకనాపల్లి గుత్తికోయగుంపు, మానుగట్ట, గద్దమడుగు తదితర గ్రామాల ప్రజలకు వైద్యచికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వినీత్ మాట్లాడుతూ .. నవ లిమిటెడ్ పాల్వంచ వారి ఆర్థిక సహాయంతో చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని సుమారు రూ.20లక్షలు విలువ చేసే నిత్యావసర సరుకులు దుప్పట్లను వరద బాధిత కుటుంబాల కోసం పంపిణీ చేయడం సంతోషించాల్సిన విషయమని, సర్వం కోల్పోయి నిరాశ్రయులైన వరద బాధితులకు ఈ సమయంలో సహకారం అందించడం గొప్ప విషయమని అన్నారు. వరదల సమయంలో రెవెన్యూ యంత్రాంగం, పోలీసు యంత్రాంగం, వివిధ శాఖల సిబ్బంది రాత్రి, పగళ్ళు శ్రమించి ప్రాణనష్టం లేకుండా కాపాడగలిగారని అభినందించారు. అలాగే వరదల సమయంలో పడవలపై ప్రజలను సురక్షిత ప్రాంతాలకు దాటించిన మత్స్యకారులను, ఎన్డిఆర్ఎఫ్ సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సుమారు 400ల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.2వేలు విలువ చేసే నిత్యావసర సరుకులను, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయుటకు కృషి చేసిన దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్కు సిబ్బందిని ఆయన అభినందించారు. భద్రాచలం ఏఎస్పీ రోహిత్రాజ్, దుమ్ముగూడెం ఎస్సైలు రవికుమార్, కేశవరావు, వైద్యాధికారులు డా.వసుంధర, డా.చైతన్యలతో పాటు దుమ్ముగూడెం మండలానికి చెందిన పలువురు ఆర్ఎంపీ డాక్టర్లు, భద్రాచలానికి చెందిన ప్రైవేటు వైద్యులు నవ లిమిటెడ్ పాల్వంచకు చెందిన వై.శ్రీనివాసమూర్తి, ఎం. శ్రీనివాసరావు, ఎస్.మోహన్, పలువురు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# ఎన్నికల ప్రక్రియలో ఓటరు జాబితా కీలకం

**జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

*ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 1*

ఎన్నికల ప్రక్రియలో ఓటరు జాబితా ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రజా సమావేశ మందిరంలో ఫోటో ఓటర్ల జాబితాల సారాంశ సవరణలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎలక్టోరల్ జాబితా సవరణలు చేపడుతున్నట్లు వచ్చే సాధారణ ఎన్నికల ముందు జరిగే చివరి జాబితా సవరణ ఇదేనని తెలిపారు. భారత ఎన్నికల సంఘం చేపట్టిన మార్పులు ఆగస్టు 2022 నుండి అమలులోకి వస్తాయని, దీనిపై అధికారులు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమం చేపట్టి అవగాహన కల్పించామన్నారు. నూతన ఓటర్ల నమోదు కోసం ఫారం-6ను మాత్రమే ఉపయోగించటం జరుగుతుందని, ఓటరు జాబితాలో పేరు తొలగింపునకు ఫారం-7 ఉపయోగిస్తామని, దీనికి మరణ ధృవీకరణ పత్రం జతచేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాలో నివాసం మార్పు, అడ్రస్‌లో సవరణ, వైకల్యం ఉన్న వ్యక్తికి నూతన ఓటర్‌కార్డు దరఖాస్తుకు ఫారం-8ను ఉపయోగించటం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఓటరుగా నమోదై ఉన్న వారు ఫారం-6బి ద్వారా ఆధార్‌నెంబర్‌ను జత చేయాల్సి ఉంటుంది. ఆధార్‌కార్డ్ అనుసంధానించటం ద్వారా ప్రతి పౌరునికి ఒకే ఓటు హక్కు మాత్రమే ఉంటుందని, తమ పేరును ఓటరు జాబితాలో ధృవీకరించుకొనుటకు



తెలియజేయాల్సి ఉంటుందన్నారు. ఆధార్‌నెంబర్‌ను అందించలేకపోతే ఫారం-6బిలో పేర్కొన్న ప్రత్యామ్నాయ పత్రాలలో ఏదైనా ఒక పత్రాన్ని సమర్పించవచ్చని, ఫార ం-6బి దరఖాస్తు వెబ్‌సైట్‌లు, యాప్‌లలో నిబంధనలను అనుసరించి స్వీయ ప్రామాణీకరణతో యు.ఐ.డి.ఐ.ఏతో రిజిస్టర్ చేయబడిన మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓ.టి.పి.ని ఉపయోగించి ఆధార్‌ను ప్రామాణీకరించుకోవచ్చని తెలిపారు. బూత్‌స్థాయి అధికారులు ఓటర్ల నుండి ఆధార్‌నెంబర్ సేకరించటానికి ఇంటింటిని సందర్శించటంతో పాటు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. గతంలో ఓటర్ల నమోదుకు జనవరి 1వ తేదిని ప్రామాణికంగా తీసుకోవడం జరిగేదని, ఈ సంవత్సరం నుంచి జనవరి 1, ఏప్రిల్ 1, జులై 1, అక్టోబర్ 1 తేదీలను ప్రామాణికంగా తీసుకుంటూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యచరణ అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం-2023ను చేపట్టేందుకు ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేయటం జరిగిందని, తేది జనవరి 1 2023 నాటికి 18 సంవత్సరాలు వయస్సు నిండిన పౌరులను ఓటర్లుగా నమోదు చేయటం జరుగుతుందని, ఓటరు జాబితాపై ఆగస్టు 4 నుండి అక్టోబర్ 24వ తేదీ వరకు ప్రీ రివిజన్ నిర్వహించి నవంబర్ 9వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేస్తామన్నారు. డిసెంబర్ 8వ తేదీ వరకు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ, డిసెంబర్ 26వ తేదీలోగా అభ్యంతరాలు, ఓటర్‌క్లయిమ్స్ పూర్తిస్థాయిలో పరిష్కరించి జనవరి 5వ తేదీన 2023 జాబితా తుది ప్రచురణ తయారు చేయబడుతుందని తెలిపారు. ఫోటో సిమిలారిటీ క్రింద గత సంవత్సరం 45,034 గుర్తించి, 21543 నమోదులు డూప్లికేట్‌గా తేలాయన్నారు. గత సంవత్సరం 100కి పైగా క్రొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు జరిగిందన్నారు. ఓటరు 2 కి.మీ. పరిధిలో తన ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాన్నారు. రాజకీయ నాయకుల ప్రతినిధులు ఓటరు జాబితా తయారీలో అధికారులకు సహకరించాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా జాబితా తయారు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుసూదన్, డి.ఆర్.ఒ. శిరీష; వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 24 డివిజన్‌లో గడప గడపకు పెళ్లికార్డు

**మంత్రి పువ్వాడ అజయ్ కుమారుడు నయన్‌రాజ్ పెళ్లి ఆహ్వానం**

**పెళ్లికార్డుతో పాటు గోడగడియారాలు పంపిణీ**

*కార్పొరేషన్ ఆగస్టు 1 ప్రభాతవార్త*



ఖమ్మం శాసనసభ్యులు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తనయుడు పువ్వాడ నయన్‌రాజ్ వివాహము అపర్ణతో ఆగస్టు 20న హైదరాబాద్ శంషాబాద్‌లోని జిఎంఆర్ ఏరినాలో జరగనుంది. వివాహ రిసెప్షన్ ఈనెల 23 మంగళవారం మమత ఎడ్యుకేషనల్ సొసైటీ భూమి టేకులపల్లిలో నిర్ణయించారు. కావున ఖమ్మం పట్టణం 24వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ కమర్తపు మురళి, ముత్యాలమ్మ తల్లి పాదాల వద్ద శుభలగ్న పత్రికను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి డివిజన్ ప్రజలకు ఇంటింటికీ వెళ్లి స్వయంగా గిఫ్ట్‌గా ఇచ్చిన గోడగడియారాలు, పెళ్లిపత్రికలను అందజేసి ఆహ్వానం పలికారు. రాష్ట్ర రవాణాశాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్‌కుమార్ కుమారుడు వివాహం సందర్భంగా ప్రేమతో పెళ్లికానుకగా డివిజన్ ప్రజలకు ఆహ్వానం పత్రికలను, గడియారాలను ఇవ్వడం జరిగిందని కార్పొరేటర్ కమర్తపు మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ రహమాన్, సెక్రటరీ గోలి రామారావు, తాజుద్దీన్, సురేష్, డివిజన్ నాయకులు మనోహర్, అస్లామ్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపాలెంలో భారీఎత్తున రచ్చబండ కార్యక్రమం

*రఘునాథపాలెం ఆగస్టు 1 ప్రభాతవార్త*

రఘునాథపాలెం మండలం రఘునాథపాలెం గ్రామంలో సోమవారం రచ్చబండ కార్య క్రమం గ్రామ అధ్యక్షులు మందా బుచ్చిబాబు ఆధ్వర్యంలో భారీ ఎత్తున జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్, జిల్లా సీనియర్ నాయకులు మానుకొండ రాధాకిషోర్ పాల్గొన్నారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు రైతులకు మేలు జరిగే రైతు డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు రైతులు బాసటగా



నిలవాలని కోరారు. అదేవిధంగా రైతు డిక్లరేషన్ రైతుకు మేలు జరిగే పథకం కాబట్టి రైతులు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. మంచుకొండ సర్పంచ్ విజయ దీపక్‌నాయక్, మాజీ సర్పంచ్ దుంపటి నగేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు దారావత్ సుధాకర్ ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గం యూత్ ఉపాధ్యక్షులు బాణోత్ కోటేష్ నాయక్, మండల నాయకులు చల్లగుళ్ల శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అర్వికల్ల ప్రేమ్‌కుమార్ మండల నాయకులు మాలోత్ రాముసాయక్, పంగిడి భూక్యా సీతారామ్‌నాయక్, జాలాది శ్రీనివాస్, కొట్టే రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా

*ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 1*

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం, సిఐటియు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం ధర్నాచౌక్‌లో సోమవారం ధర్నా నిర్వహించి ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎర్ర శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో ఆయా సంఘాల జిల్లా కార్యదర్శులు పొన్నం వెంకటేశ్వరరావు, బొంతు రాంబాబు, కళ్యాణ వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు కనీసవేతన చట్టాలను అమలు చేయాలని, రైతు సమస్యలు పరిష్కరించాలని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, అర్హులైన పేదలందరికీ డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు, రేషన్‌కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, తుమ్మ విష్ణువర్ధన్, సిఐటియు జిల్లా నాయకులు వై.విక్రం, రైతు సంఘం నాయకులు తాత భాస్కర్‌రావు, షేక్ మీరా వరప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తాళ్లపల్లి కృష్ణ, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, శ్రామిక మహిళా సంఘం నాయకులు పెన్నంటి రమ్య, అమరావతి ఐద్వా జిల్లా నాయకురాలు మెరుగు రమణ, ఇతర సిఐటియు నాయకులు భూక్యా శ్రీను, బండారు యాకయ్య, కాంపాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# 5న అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ధర్నా

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు**

**పువ్వాళ్ల దుర్గాప్రసాద్**

*ప్రభాతవార్త ప్రత్యేకప్రతినిధి, ఖమ్మం*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు నిరసనగా ఏఐసీసీ ఆదేశానుసారం టీపీసీసీ పిలుపు మేరకు ఆగస్టు 5న జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తెలిపారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు ఈనెల 5న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల స్థాయిలో ధర్నా కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెరిగిన నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఆర్థిక మాంద్యం, నిరుద్యోగం, అగ్నిపథ్



అంశం నిత్యావసర వస్తువులపై జీఎస్టీ వంటి అంశాలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిజేపీ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని అన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆగస్టు 9వ తేదీ నుండి 15 వరకు జిల్లాలో 75 కిలోమీటర్లు ఆజాదీకా గౌరవ్ యాత్ర పేరుతో జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్ర కూసుమంచి నుంచి పెనుబల్లి వరకు 75 కిలోమీటర్లు, 75 మంది కార్యకర్తలకు తగ్గకుండా భారీ పాద యాత్ర నిర్వహించ నున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్త నిరసనలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దోపిడీలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, జిల్లా ఓబీసీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మల్లెల అజయ్, జెర్రిపోతుల అంజనీకుమార్, నేలకొండపల్లి నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూర నాగరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## వీఆర్ఏల వంటావార్పు

*మణుగూరురూరల్, ప్రభాతవార్త, ఆగస్టు1 :*



తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వీఆర్ఏలు మణుగూరు తహశల్దార్ కార్యాలయం ఎదురుగా నిరవధిక సమ్మెను నిర్వహిస్తున్నారు. ఈ సమ్మెలో భాగంగా 8వరోజు సోమవారం వీఆర్ఏల ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ దీక్షా శిబిరాన్ని పలుపార్టీల నాయకులు సందర్శించి తమ మద్దతును తెలిపారు. వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు సాలయ్య, అనిల్, వెంకటేశ్వర్లు, భాగ్యలక్ష్మి, స్వప్న, ప్రశాంత్, నర్సయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వం జీవో నెం.22ను అమలుచేయాలి

*మణుగూరురూరల్, ప్రభాతవార్త, ఆగస్టు1 :*



సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 22ను అమలుచేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం మణుగూరు ఏరియా ఇన్‌చార్జి ఎస్వోటూ జీఎంను రజాక్‌పాషాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఏ.మంగీలాల్, జి.నాగేశ్వరరావు, టి.రామకృష్ణ, కే.వెంకటనారాయణ, కే.నాగేశ్వరరావు, ఎం.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫీవర్ సర్వే

*మణుగూరురూరల్, ప్రభాతవార్త, ఆగస్టు1 :*



మణుగూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని పద్మగూడెం గ్రామంలో వైద్యఆరోగ్య సిబ్బంది సోమవారం ఫీవర్ సర్వే నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచ్ రజిత, హెల్త్ అసిస్టెంట్లు రామ్‌ప్రసాద్, శైలజ, విజయ్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్‌వాక్‌లో ప్రభుత్వవిప్ రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు01:*

ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రతిరోజు మార్నింగ్‌వాక్ చేసే క్రమంలోపలువురిని కలిసి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకుం టారు. ఇందులో భాగంగా సోమవారం మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలు నందు మార్నింగ్ వాక్‌లో భాగంగా వాకింగ్‌కు వచ్చిన వారితో కలిసి ముచ్చటిం చారు. మండలంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే మణుగూరు పట్టణంలో ఓపెన్‌జిమ్ ఏర్పాటతో పాటు రిక్రియేషన్‌క్లబ్ నిర్మించనున్నట్లు, ఇందుకు అవసరమైన ప్రతిపాధనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు.

## శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో మాజీఎమ్మెల్యే పాయం ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు1 :*



మణుగూరు ఏరియా పీవీకాలనీలోని శ్రీకోదండరామాలయంలో మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాధురి దంపతుల కుమార్తె స్వప్నిరెడ్డి–అర్జున్‌రెడ్డిల వివాహ ఆహ్వానపత్రికను స్వామివారి ఆలయంలో సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ జంటపై సీతారాములవారి ఆశీస్సులు ఉండాలని వేదపండితుల సమక్షంలో వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ పుచ్చకాయల శంకర్, గోరంట్ల కనకయ్య, తరుణ్‌రెడ్డి, కీసర శ్రీనివాసరెడ్డి, టీవీసుబ్బారెడ్డి, నిట్టా జీవరత్నం, మాదాడి రాజేష్, పల్లపు తిరుమలేష్, బల్లెం సురేష్, బర్ల స్వేతన్, మడకం శ్రీను, ఎస్కే.మహబూబ్‌పాషా, తమ్మిశెట్టి సాంబ, చింతల కృష్ణ, బత్తుల నవీన్, మట్టపల్లి సతీష్, కంప రవి, తెగుళ్ల శ్రీను, రాంబాబు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూమ్ కాలనీకి మంచినీటి సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్‌కు బీజేపీ నాయకుల వినతి

*మణుగూరురూరల్, ప్రభాతవార్త, ఆగస్టు1 :*

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోగల డబుల్‌బెడ్‌రూమ్ కాలనీవాసులకు మంచినీటి సౌకర్యంతోపాటు డ్రైనేజీ, సీసీరోడ్లు నిర్మించాలని కోరుతూ.. మండల బీజేపీ ఆధ్వర్యంలో నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు మాట్లాడుతూ.. మణుగూరు మున్సిపాలిటీలోని డబుల్‌బెడ్‌రూమ్ కాలనీవాసులు అనేక సమస్యలతో అవస్తలు పడుతున్నారన్నారని, డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షం వస్తే వర్షపునీరు రోడ్లపై ప్రవహిస్తూ ఇండ్లలోకి చేరుతుందన్నారు. మంచినీటి వసతి లేకపోవడంతో బిందెలతో తెచ్చుకోవాల్సిన దుస్థితి ఉందన్నారు. పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని, దోమలు విపరీతంగా ఉండడంతో ప్రజలు రాత్రివేళల్లో నిద్రపోయే పరిస్థితి లేదన్నారు. ప్రజలు డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి వ్యాధుల భారినపడుతున్నారన్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు01:*



మణుగూరు ఏరియా సింగరేణి హైస్కూలు పీవీకాలనీలో 1993–94 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు సోమవారం ఒకే వేధికపై కలుసుకున్నారు. అత్యంతఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీసమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలనాటి మధురజ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అందరూ ఒకరినొకరు పలకింపులతో యోగక్షేమాలు తెలుసుకున్నారు. సుమారు 28సంవత్సరాల తర్వాత ఒకే దగ్గర కలుసుకొని తమకు విద్యను భోదించిన ఉపాధ్యాయులను గుర్తుచేసుకొని రోజంతా ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు సతీష్, యేసు, కల్తి నర్సింహారావు, టి.నర్సింహారావు, పూర్ణ, మహేష్, వెంకటస్వామి, రమేష్, శంకర్, శాంతిబాబు, శివచత్రి, కృష్ణంరాజు, రవి, శ్యామ్‌బాబు, కొండల రావు, భారతి, శశికళ, నాగలక్ష్మి, పద్మ, సరిత, బేబీకుమారి, నాగప్రవీణ, లలిత, రాజేశ్వరి, ఉషారాణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమ్మెకు భారతీయ జనతా పార్టీ సంఘీభావం

*అశ్వాపురం,ఆగష్టు01,ప్రభాతవార్త.*

తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం వారం రోజులుగా సమ్మె చేస్తున్న వీఆర్ఏలు సోమవారం వంటావార్పుతో తమ నిరసన వ్యక్తం చేశారు. వీఆర్ఏల సమ్మెకు భారతీయ జనతా పార్టీ మండల కమిటి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఇండియన్ అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ కమిటి సభ్యులు ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు ఆశలు కల్పించి మోసంచేయడం కేసీఆర్‌కు కొత్తేమీ కాదని, వీఆర్ఏలకు 2020లో అసెంబ్లీ సాక్షిగా ప్రకటనచేసిన పే స్కేలు జీవోను విడుదల చేసి అమలు పరచాలని, అర్హత కలిగిన వీఆర్ఏలకు పదోన్నతలు కల్పించాలని, 55యేండ్లు పైబడిన వారికి వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాజాపా మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య పాల్గొన్నారు.



## ముంపు బాధితులకు బియ్యం,నగదు వితరణ



*అశ్వాపురం,ఆగష్టు01,ప్రభాతవార్త.* గోదావరి వరదల ముంపుకు నిరాశ్రయులైన చింతిర్యాల గ్రామంలోని 80మంది బాధితులకు సోమవారం అదే గ్రామానికిచెందిన యెక్కటి పురుషోత్తంరెడ్డి తనవంతు సాయంగా ఒక్కో కుటుంబానికి 10కిలోల బియ్యం, 1000రూపాయల నగదు అందజేశారు. చింతిర్యాల సర్పంచ్ కల్లూరి లక్ష్మీనారాయణ, పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎంపీపీ ముత్తినేని సుజాత, జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్, జిల్లా, మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దిన్, ఎస్‌కే ఖదీర్, మాదిగ జేఏసీ జిల్లా కార్యదర్శి రావులపల్లి నర్సింహారావు, టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఓరుగంటి రమేష్, సంతపురి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## వరద బాధితులకు అమెజన్ సహకారం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*




ఇటీవల వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన దుమ్ముగూడెం మండల పరిధిలోని వర్క్ షాపు సున్నం బట్టి గంగోలు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోని వరద బాధితులకు అమెజాన్ సహకారంతో వరంగల్‌కు చెందిన బాలవికాస ఎన్‌జిఓస్ ప్రతినిధులు సోమవారం అమెజాన్‌కు సంబంధించిన సరుకులను పంపిణీ చేశారు. సీనియర్ మేనేజర్ ప్రతాపరెడ్డి, మేనేజర్ శివరాం, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బాలమోహన్, ఫీల్డ్ కోఆర్డినేటర్స్ కిరణ్, విమల్ పాల్గొన్నారు.

## బూర్గంపహాడ్ పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన ఎస్పీ డా.వినీత్

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

పోలీసు స్టేషన్‌ను సోమవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్ .జీ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్‌కు వచ్చిన బాధితులను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీసు స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. 5ఎస్ సిస్టమ్ అమలులో భాగంగా పోలీసు స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బూర్గంపహాడ్ పోలీసు స్టేషన్‌లో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# కార్మికుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

ప్రపంచ ఆటో యూనియన్ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లెందు పట్టణంలో గల ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెండాను ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆటో యూనియన్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కరోనా భారిన పడి మృతి చెందిన ఆటో కార్మికులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆటోలో వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించారు. హనుమంతులపాడుకు చెందిన వేమలపల్లి శంకర్, రెండో వార్డులోని బిక్షం, 21 ఏరియాలోని నూనె బిక్షం, 21 ఏరియాలోని మనోహర్‌రావుగౌడ్, 16వ వార్డులోని భూక్య లక్ష్మణ్, బాలాజీనగర్‌లోని రాంబాబు కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.5 వేల నగదు, 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ ఇల్లెందు అధ్యక్షుడు కామిశెట్టి సైదులు, కౌన్సిలర్ వారా రవి, ఉపాధ్యక్షుడు తిరుమలరావు, అశోక్, రాజు పాసి, విఎస్ భద్రయ్య, ఎలమంద రమేష్, చందు, శ్రీకాంత్, అబ్దుల్ నబి, గుండా శ్రీకాంత్, కుంట నవాబ్, కౌనిసలర్ గిన్నారపు రజిత, పాలడుగు రాజశేఖర్, గిన్నారపు రాజేష్, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, ఘాజి, నీల రాజశేఖర్, తాండ్ర నాగరాజు, మేకల శ్యామ్, నాగపురి మురళీధర్, పర్రె శ్రీనివాస్, యాకూబ్, రాచపల్లి శ్రీను, తుంగపల్లి మహేష్‌లు పాల్గొన్నారు.

# ఇల్లెందును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా, కొత్తగా బోడు, కొమరారం, సుదిమళ్ల లను మండలాలుగా ప్రకటించాలని కోరుతూ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి అఖిలపక్షం ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఆయనతో పాటు మరో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌కు కూడా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వరరెడ్డి మట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడుతామని హామీ ఇచ్చారని, త్వరలోనే సీఎం కేసీఆర్‌ను ఇల్లెందుకు తీసుకు వస్తామని అన్నారని నాయకులు తెలిపారు. మీ డిమాండ్ సహేతుకమై నదేనన్నారని అన్నారు. అఖిలపక్షంను ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్ ఎమ్మెల్సీల వద్దకు తీసుకెళ్ళారని వివరించారు. ఈ బృందంలో సీపీఎం నాయకులు అబ్దుల్ నబి, దేవులపల్లి యాకయ్య, సీపీఐ నాయకులు ఉడుత ఐలయ్య, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు రేసు బోసు, కాంగ్రెస్ నాయకులు దొడ్డా డానియల్, వైఎస్ఆర్‌సీపీ నాయకులు రాములు, ఆల్ ఇండియా లేబర్ పార్టీ రాష్ట్ర నాయకులు భట్టు శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు తాతా గణేష్‌లు ఉన్నారు.

## వీఆర్ఏల సమ్మెకు మద్దతు

**టేకులపల్లి,ఆగస్టు 1 ప్రభాతవార్త:**

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపడుతున్న విఆర్ఏలు దీక్ష శిభిరానికి ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి నోముల భానుచందర్, బిజేపి పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ బాలాజీలు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. వీఆర్ఏలు లేకుంటే చాలా కష్టంగా మారుతుందన విషయాన్ని గుర్తుచేశారు. వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యువజన మండల అద్యక్షుడు భూక్య అజయ్‌నాయక్,చిక్కా వెంకటేశ్వర్లు, బాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## గిరిజనుల హక్కులను కాపాడాలి



**దమ్మపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త:**

గిరిజనుల పట్ల ప్రభుత్వాలు చిన్నచూపు చూడకుండా వారి హక్కులను కాపాడాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రం దమ్మపేటలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య సిపిఐ అనుబంధ సమాఖ్యల ఆధ్వర్యంలో తహశీల్దార్ స్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజనుల హక్కులను కాలరాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

పేద గిరిజనులందరికి గిరిజనబంధు పథకాన్ని వర్తింపజేయాలని, భూమి లేని గిరిజనులకు 3 ఎకరాల భూమి ఇవ్వాలని లేకుంటే రూ.30లక్షల బ్యాంక్ డిపాజిట్ చేసి వడ్డీ సదుపాయం కల్పించాలని, ఇండ్లులేని వారికి డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు ఇవ్వాలని, పోడు గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగమణి, జాన్‌బీ, కుంజా కృష్ణవేణి, సత్యవతి, సీత, శ్రీను గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు ఏరియాలో 57 శాతం బొగ్గు ఉత్పత్తి

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



సింగరేణి ఇల్లెందు ఏరియాలో 2022 జూలై నెల బొగ్గు ఉత్పత్తి 57 శాతం జరిగినట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. సోమవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2022 జూలై నెలకు నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి 3.56 టన్నులకు గాను 2.03 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 57 శాతంలో నిలిచిందన్నారు. రైల్వే మార్గం ద్వారా 1.93 లక్షల టన్నుల రవాణా చేయగా, 0.09 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా రవాణా చేసినట్లు వెల్లడించారు. మొత్తం 2.02 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగిందన్నారు. జూలై నెలలో 52 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేశామని జీఎం తెలిపారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయడం పట్ల సంబంధిత అధికారులు, ఉద్యోగులను, సూపర్వైజర్లను, జీఎం ప్రత్యేకంగా అభినందించారు. విలేకరుల సమావేశంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఏజీఎం (ఇఇ) ఎం.గిరిధరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం నాయకులకు నివాళులు



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాడిన యోధుడు, సీపీఎం అఖిల భారత నేత హరికిషన్‌సింగ్ సూర్జిత్, తెలంగాణ సాయుద రైతాంగ పోరాట యోధుడు సీపీఎం రాష్ట్ర నేత కృష్ణమూర్తిలకు వర్ధంతి సందర్భంగా ఇల్లెందు సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నివాళులర్పించారు. వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అబ్దుల్ నబి, సీనియర్ నేత దేవులపల్లి యాకయ్య, తాళ్లూరి కృష్ణ, వజ్జ సురేష్, మన్యం మోహన్‌రావు, జలాల్ మహ్మద్, కామ నాగరాజు, సీహెచ్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.




## బాలికల పాఠశాలలో ఉచిత వైద్యశిబిరం



**టేకులపల్లి,ఆగస్టు1 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో సులానగర్ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి విరుగు నరేష్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. పాఠశాలలో 42మంది విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సను అందజేశారు. జ్వరంతో బాధపడుతున్న ఆరుగురు విద్యార్థినిలకు రక్త పరీక్ష చేసి వ్యక్తిగత పరిశుభ్రత, సీజన్‌లో వచ్చే వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రతలపై అవగాహన కల్పించారు.కార్యరకమంలో కెజీబివి ప్రిన్సిపాల్ సంతు, ఎఎన్‌యం పరంగిణి, సీతమ్మ, మజహరి, రమేష్‌బాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలి




**టేకులపల్లి,ఆగస్టు1 ప్రభాతవార్త:**

సాగులో ఉన్న పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుగులోత్ రాంచందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాని, అర్హులైన పేదలకు పెన్షన్ ఇవ్వాలని, కోయగూడెం సింగరేణి బొగ్గు బ్లాక్ ప్రవేటీకరణం ఇతర బ్లాకుల ప్రవేటీకరణను నిలిపేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల నాయకులు ఎజ్జు భాస్కర్, గుగులోత్ శ్రీను, భద్రయ్య, రాములు, బండి వీరభద్రం, సోని జయమ్మ, భారతీ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యతమైన భోజనం పెట్టాలి

**టేకులపల్లి,ఆగస్టు1 ప్రభాతవార్త:**




ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని పిడిఎస్‌యు జిల్లా కోశాధికారి జె. గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం టేకులపల్లిలో పలువురు మాట్లాడారు. సన్నబియ్యం అంటూ దొడ్డు బియ్యం పెడుతున్నారని పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలు పెంచలేదని పాఠశాలలో కనీస సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థులపట్ల సవతిప్రేమ చూపించకుండా విద్యార్థుల భవిష్యత్తుతో భాటవేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించకుంటే పిడిఎస్‌యు ఆద్వర్యంలో ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు ప్రవీణ్, శివ, రాజు, దివ్య, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత సహాయం అందించిన కెసిఆర్ ఒక్కడే

## 31 యూనిట్లకు రూ. 3 కోట్ల 10లక్షలు మంజూరు





*దమ్మపేట రూరల్,ఆగష్టు1 ప్రభాతవార్త*

వ్యక్తిగతంగా ఆర్థికసహాయం అందిస్తున్న ముఖ్యమంత్రిని నేను ఇంతవరకు ఏ రాష్ట్రంలో చూడలేదని, తెలంగాణ ప్రజలు చేసుకున్న పూర్వజన్మ పుణ్యఫలం వలనే కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండటం సంతోషకరమైన విషయమన్నారు అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు. దళితబంధు పథకంలో లబ్దిదారులకు యూనిట్లను మంజూరు చేసేందుకు సోమవారం మండలంలో పర్యటించారు. దీనిలో బాగంగా రైతువేధిక వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుపేద దళితుల అభివృద్ధి కోసం వ్యక్తిగతంగా 10 లక్షల రూపాయల ఆర్థికసహాయం చేయడం నిజంగా గొప్ప నిర్ణయమన్నారు. వీటిని లబ్దిదారులు ఉపయోగించుకొని ఆర్థికంగా స్థిరపడాలని ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యమన్నారు. మొత్తం తొలివిడతగా 31 మంది లబ్దిదారులను ఎంపిక చేశామని వారికి 3కోట్ల 10లక్షల రూపాయలను వారివారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమచేయడం జరిగిందన్నారు. దీనిలో ట్రాక్టర్లు 12, బొలేరో వాహనాలు 2, మిగతావి కోళ్ళఫారాల షెడ్లు, సూపర్‌బజార్‌లు, బట్టల దుకాణాలు, వివిద వ్యాపారాలకు లబ్దిదారులను ఎంపిక చేసి అందించడం జరిగింది. ఎవరికైనా అర్హులకు యూనిట్‌లు అందని ఎడల నిరుత్సాహపడవద్దని, రెండవ సారి మంజూరు చేసే సమయంలో చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో యంపిపి సోయం ప్రసాద్, జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, వైస్ యంపిపి దారా మల్లిఖార్జునరావు, దళితబంధు పథకం నియోజకవర్గ ప్రత్యేక అధికారి సీతారాం నాయక్, యస్సీ కార్పొరేషన్ ఇడి . జి. ముత్యం, యంపిడివో చంద్రశేఖర్, తహశీల్దార్ స్వామి, ఇన్‌చార్జి యంపివో పి కృష్ణ, కోపరేటివ్ చైర్మన్ రావు జోగేశ్వరరావు, వెటరన్నరీ వైద్యులు మన్యం రమేష్‌బాబు, టిఆర్‌యస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు , వివిద పంచాయితీల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# అమాంతం తగ్గిన టన్ను పామాయిల్ ధర

**-రెండు నెలల వ్యవధిలో రూ.6653తగ్గుదల -ఆగస్టు నెలకు గాను రూ.16,814లుగా ప్రకటన-నిరాశలో పామాయిల్ రైతులు**



*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

టన్ను పామాయిల్ ధర అమాంతం తగ్గడంతో పామాయిల్ రైతులు నిరాశకు గురౌతున్నారు. ఆగస్టు నెలకు ఆయిల్‌ఫెడ్ అధికారులు టన్ను పామాయిల్ ధర రూ.16,814లుగా ప్రకటించారు. జూన్ నెలను పోల్చుకుంటే రూ.6653ల మేర ధర తగ్గింది. జూన్ నెలకు గాను రూ.23, 467లు, జూలై నెలకు గాను రూ.20,267లు ఉండగా వరుసగా రెండు నెలల కాలంలో దాదాపు రూ.3వేలకు పై చిలుకు తగ్గుతూ రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అశ్వారావుపేట, దమ్మపేట మండలాల రైతులు ఎక్కువ శాతం పామాయిల్ సాగు చేస్తుండగా టన్ను ధర రూ.20వేలకు పైబడి ఉండటంతో ఎంతో ఆశాజనకంగా సాగు చేస్తున్నారు. కాగా ఆమాంతం రెండు నెలల వ్యవదిలో భారీగా ధర తగ్గడంతో నిరాశకు గురౌతున్నారు.

# దళితుల ఆర్థికాభివృద్ధి కోసమే దళితబంధు



*అశ్వారావుపేట అర్బన్, ప్రభాతవార్త:*

దళితులు అన్ని రంగాలలో లబ్దిపొందాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం దళితబంధు అని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు పేర్కొన్నారు. దళితబంధు ద్వారా మండలంలోని లబ్దిదారులు 10యూనిట్‌లకు సంబంధించి ట్రాక్టర్‌లు, రెండు యూనిట్‌లకు సంబంధించి కార్లు, ఒక ఫ్యాన్సీ షాప్, ఒక టెంట్ హౌస్, బట్టల షాప్‌లు ఏర్పాటు చేసుకోగా వాటిని మెచ్చా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి సోమవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక గిరిజన భవన్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్నారని అన్నారు. ఇందులో భాగంగా వెనకబడిన వర్గాల అభివృద్ధికై దళితబంధు పథకం ప్రవేశపెట్టారని ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మనం మర్చిపోకూడదని అన్నారు. ప్రతీ ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, వైస్ ఎంపిపి చిట్లూరి ఫణీంద్ర, సర్పంచ్‌లు అట్టం రమ్య, సుమతి, రాజమోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

## కాంగ్రెస్ ఆద్వర్యంలో రాస్తారోకో



*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో కోర్టు, ఆర్‌టిఓ ఆఫీస్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లు ఏర్పాటు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. సోమవారం స్తానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో మండల అధ్యక్షులు మొగళ్ళపు చెన్నకేశవరావు, టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణిల ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పై కార్యాలయాలకు వెళ్ళాలంటే దమ్మపేట, అశ్వారావుపేట వాసులు దాదాపు 100కిలోమీటర్‌లు వెళ్ళాల్సి వస్తుందని అన్నారు. గతంలో సత్తుపల్లిలో ఈ కార్యాలయాలు ఉండేవని ప్రస్తుతం కొత్తగూడెంకు తరలడంతో ఈ రెండు మండల ప్రజలు సరైన రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అశ్వారావుపేటలో గాని దమ్మపేటలో గాని కోర్టు, ఆర్‌టిఓ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మా రాంబాబు, బూసి పాండురంగ, వెంకటేశ్వరావు, మరియమ్మ, వగ్గెల అనసూర్య, చిన్నంశెట్టి రామకృష్ణ, దుర్గారావు, వేముల ప్రతాప్, దేవరాజ్, జేమ్స్, ములగిరి కృష్ణ, బాలగంగాధర్, అమర్‌నాద్ తదితరులు పాల్గొన్నారు.




## జనసేన కార్యకర్తలకు అండగా ఉంటాం



*దమ్మపేట రూరల్,ఆగష్టు1 ప్రభాతవార్త :*

జనసేన పార్టీ కార్యకర్తలకు పార్టీ అన్ని వేళాల అండగా ఉంటుందని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రముఖ సినీ నిర్మాత కొణిదల నాగబాబు అన్నారు. సోమవారం సీతారాంపురంలలోన శ్రీకాంత్ అనే కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం జనసేన పార్టీ దిమ్మెను జెండా ఎగురవేసి ఆవిష్కరించారు. అనంతరం నాగబాబు మాట్లాడుతూ ఆంధ్రాలో మాత్రమే జనసేన ఉంది, తెలంగాణలోకి రాదని ఎవరైనా జన సేన కార్యకర్తలను నిరుత్సాహపరిచే ప్రయత్నం చేస్తే జనసేన సైనికులకు అండగా మేము అన్ని సమయాల్లో ఉంటామన్నారు. ఎవరైనా ఎద్దేవా చేస్తే సమయం వచ్చినప్పుడు జనసేన సైనికులు ప్రళయం సృష్టిస్దారని , ఎవరూకూడా అధైర్యపడవద్దని అభిమానులకు తెలిపారు. సమయాభావం వలన ఎక్కువ సమయం మాట్లాడలేక పోతున్నాని, ఇంకా దమ్మపేట, అశ్వారావుపేట వెళ్ళాల్సి ఉందని అన్నారు. అక్కడి నుండి దమ్మపేటకు నాగబాబు వస్తున్నారని తెలుసుకొని అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. తొలుత వస్తున్నారని, ఆ తర్వాత రావడం లేదని తెలిసి అభిమానులు నిరుత్సాహంతో వెను తిరిగారు. ఎట్టకేలకు జనసేన పార్టీ దిమ్మెను జనసేన కార్యకర్తలు, అభిమానులు ఆవిష్కరించారు.

## ఎమ్మెల్యే మెచ్చాకు ఘన సత్కారం



*దమ్మపేట రూరల్,ఆగష్టు1 ప్రభాతవార్త :*

స్థానిక పంచాయితీ కార్యాలయంలో అశ్వారావుపేట యంయల్‌ఏ మెచ్చా నాగేశ్వరరావుని పంచాయితీ పాలకమండలి సభ్యులు సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యంయల్‌ఏ చేతులుమీదుగా గ్రామస్థులకు తడిచెత్త, పొడి చెత్త బుట్టలను అందించారు. అదేవిదంగా పంచాయితీ వర్కర్లకు నూతన యూనిఫాం దుస్తులను అందించారు. పంచాయితీ అభివృద్ధికి గానూ గతంలో ఏ శాసనసభ్యులు చేయలేనంతగా కోటీ రూపాయల నిధులతో సిసి రోడ్లను మంజూరు చేసిన ఘనత యంల్‌ఏ మెచ్చా నాగేశ్వరరావుకి ఉందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతతి వార్డు సభ్యుడు హితోదికంగా శాలువాతో సన్మానించాలని నిర్ణయించుకొని ఈ కార్యక్రమం చేపట్టినట్లు వైస్ సర్పంచ్ దారా యుగంధర్ తెలిపారు. పంచాయితీలోని మొత్తం వార్డు సభ్యులతో పాటుగా సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు కూడా యంయల్‌ఏ ను ఘనంగా సత్కరించారు. వైస్ యంపిపి దారా మల్లికార్జునరావు ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రతి వార్డు సభ్యునికి కూడా మిగతా సిసి రోడ్లు మంజూరు చేయించాలని. అదేవిధంగా మండలానికి మరొక కోటి రూపాయలు యంయల్‌ఏ నిధులనుండి మంజూరు చేయించగలిగితే మిగతా పంచాయితీల్లో కూడా కొంతమేరకు సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పసుపులేటి కృష్ణ, యంపిపి ప్రసాద్, జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, తహశీల్దార్ స్వామి, మాజీ పంచాయితీ ప్రత్యేకాధికారి మన్యం రమేష్‌బాబు, పంచాయితీ సిబ్బంది, వార్డు సభ్యులు ,టిఆర్‌యస్ నాయకులు పాల్గొన్నారు.

# వంటావార్పుతో నిరసన తెలిపిన విఆర్ఏలు




కారేపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విఆర్ఏలు చేపట్టిన సమ్మె సోమవారం 8వ రోజుకు చేరుకుంది. విఆర్ఏలు తమ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చేస్తున్న జాప్యానికి నిరసనగా శిబిరం వద్దే వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. కాగా విఆర్ఏలు చేపట్టిన సమ్మెకు విఆర్వోలు రమేష్, రవికుమార , కృష్ణంరాజు, నాగలక్ష్మి, అరుణ్‌కుమార్, ప్రకాశ్, మీనయ్య , ముత్యాలరావులు సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా విఆర్ఎల సంఘ జిల్లా నాయకులు బాలరాజు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలనే అమలుచేయమని కోరుతున్నామని చెప్పారు. నిరుపేద విఆర్ఏ కుటుంబాలు నేడు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ఇతర ప్రభావం వారి కుటుంబాలపై తీవ్రంగా పడుతుందన్నారు.నెలలు దాటుతున్న విఆర్ఎల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ తీరును విమర్శించారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగుతుందని చెప్పారు ఈ కార్యక్రమంలో కొండబోయిన జ్యోతిబసు, చెవుల శ్రీను, గుగుళ్ల వెంకటేష్, వేమూరి వెంకన్న, కవిత,చిన్న, భిక్షం, సుజాత, సురేష్, లీలావతి, సత్యనారాయణ, ముత్తయ్య, వెంకులు, కోటయ్య, గిరీష్ మనోజ్, అంజయ్య, కళావతి,వెంకటి పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనం స్థలం పరిశుభ్రం



కామేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో పల్లె ప్రకృతి వనం కోసం కేటాయించిన స్థలంను సోమవారం పరిశుభ్రపరిచారు.భూమి చదును పనులు కూడా నిర్వహించారు.ఎస్సీ హాస్టల ఆవరణంలో పిచ్చి మొక్కలను తొలగించారు.ఆయా పనులను సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఏపీవో ఎ.శ్రీరాణి, పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, టిఏ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్యుమెంట్ ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయాలి

### ఎమ్మెల్యే కందాళకు వినతిపత్రం ఇచ్చిన ప్లాట్ల కొనుగోలుదారులు



కూసుమంచి ఆగస్టు 1 ప్రభాతవార్త

డాక్యుమెంట్ ఉన్న ప్రతి ప్లాట్‌ను రిజిస్ట్రేషన్ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డికి డాక్యుమెంట్ ఉన్నా రిజిస్ట్రేషన్ కాని ప్లాట్లు కొన్న బాధితులు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కాని బాధితులంతా వచ్చి ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డికి తెలియజేశారు. ప్రభుత్వ అధికారులు రిజిస్ట్రేషన్ అధికారుల తప్పిదాల వల్ల 2020 ఆగస్టు 20, ఆతర్వాత రిజిస్ట్రేషన్ అయి డాక్యుమెంట్ ఉండి కూడా తిరిగి రిజిస్ట్రేషన్ చేయని కారణంగా ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాన్ని పోషించుకోలేకపోతున్నామని, కూతురు పెళ్ళిళ్లు కూడా చేయలేక పోతున్నానని వడ్డీలకు తెచ్చిన అప్పులు తీర్చలేక వడ్డీ వ్యాపారస్తుల నుంచి వచ్చే వేధింపుల వల్ల ఆత్మహత్యలే తప్ప ఇంకో మార్గం లేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ రంగం మీద ఆధారపడి సుమారు ఇరవై వేల మంది జీవిస్తున్నారని అటువంటి రంగాన్ని ప్రభుత్వం సరైన ఆలోచన లేకుండా నిర్వీర్యం చేస్తుందని,వెంచర్ యజమానులు తమ ప్లాట్లన్నీ ఏదో ఒక విధంగా అమ్ముకొని బయటపడ్డారని కావున వారికి ఎలాంటి ఇబ్బందులను లేవని ప్లాట్లు కొన్నవారు మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారిని ఏ విధంగానైనా ప్రభుత్వంతో మాట్లాడి ఇప్పటి వరకు డాక్యుమెంట్ ఉన్న ప్రతి ప్లాట్‌ను రిజిస్ట్రేషన్ చేయించాలని ఎమ్మెల్యేని కోరారు. ఎమ్మెల్యే కందాళ వారి ఆవేదనను కలెక్టర్ వి.పి.గౌతమ్‌కు ఫోన్‌లో వినిపించారు. ఏదో ఒక విధంగా బాధితులను ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేయాలని, తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొక్క శేఖర్‌గౌడ్, తాటి వెంకటేశ్వర్లు, అజ్మీరా కిషోర్‌నాయక్, రవీందర్‌రెడ్డి, రామ్‌సింగ్‌నాయక్, రామకోటి నాయక్, గూడ ఉపేందర్‌గౌడ్, మాడిశెట్టి నాగేశ్వరరావు, భువనగిరి శ్రీనివాసరావు, తుమ్మల వెంకటేశ్వర్లు, పోట్ల శ్రీను, రవి, వెంకటేశ్వర్లు సత్యనారాయణ,హుస్సేన్ పాల్గొన్నారు.

## యుటిఎఫ్ జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా దొడ్డా

వైరా,ఆగస్ట్01,ప్రభాతవార్త:



రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైరా మండలంలోని తాటిపూడి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న వరప్రసాద్ మాట్లాడుతూ తనపై ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని అన్నారు. 1996వ సంవత్సరంలో ఉద్యోగ బాధ్యతలను చేపట్టిన నాటి నుంచి నేను సంఘంలో మండల, జిల్లా కమిటీ ఉపాధ్యాయుల సమస్యల పట్ల సర్వీస్ నిబంధనల ఉపాధ్యాయ రంగ సమస్యలను పరిష్కరించడంలో బాధ్యత వహిస్తానని అన్నారు. అధికారుల, ఉపాధ్యాయుల సహకారాన్ని తీసుకొని ముందుకు పోతానని అన్నారు. ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికకావడం పట్ల వైరా మండల శాఖ అధ్యక్షులు రాము, ప్రధాన కార్యదర్శిగా బోస్‌బాబు, వాలి సురేష్ బాబు, కరుణాకర్, అశోక్, లక్ష్మి, ఝాన్సిరాణి, శారదలు వరప్రసాద్‌కు అభినందనలు తెలియజేశారు.

## రెబ్బవరం అంగన్‌వాడీలో తల్లిపాల వారోత్సవాలు



వైరారూరల్,ఆగస్ట్01,ప్రభాతవార్త:

మండల పరిధిలోని రెబ్బవరం గ్రామ అంగన్‌వాడీ-2 సెంటర్ టీచర్ కె.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు తల్లిపాలు గురించి అవగాహన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.బాలాజి హాజరై వారు మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు గంటలోపు తల్లిపాలు తాగిస్తే ఆరోగ్యకరంగా ఉంటారని, పిల్లలు చురుకుగా ఉండాలంటే గర్భిణీ స్త్రీలు, బాలింతలు పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని, గర్భిణీలు నివసించే ప్రాంతాలు ఆహ్లాదకరంగా ఉండేలా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. అనంతరం వారి చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పాలు, గుడ్లు, బాలామృతం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాదం రామారావు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, అంగన్‌వాడీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విఆర్ఏలకు కాంగ్రేస్ సంఘీభావం

వైరా,ఆగస్ట్01,ప్రభాతవార్త:



వైరాలో తహశీల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్న విఆర్ఏలకు వైరా కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలిపింది. మండల కాంగ్రెస్ సోమవారం మండల నాయకులు శిబిరం దగ్గరకు వెళ్లి వారికి అన్నిరకాలుగా మా పార్టీ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శీలం వెంకటనర్సిరెడ్డి, వైరా పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, రాష్ట్ర కిషన్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, కెజి సిరిపురం ఎంపిటిసి మట్టూరి కృష్ణారావు, పాలేటి నర్సింహారావు, జిల్లా నాయకులు పొదిలి హరినాథ్, యడ్లపల్లి వీరయ్యచౌదరి, కన్నెగంటి నగేస్, బోళ్ళ గంగారావు, ఏదునూరి శ్రీను, దుగ్గిరాల బాలస్వామి, ఆది ఆనంద్‌రావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లిలో ఘనంగా ఆటో డ్రైవర్ల దినోత్సవం



కారేపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త

ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా కారేపల్లిలో సోమవారం ఆటోడ్రైవర్ల సంఘ అధ్యక్షులు షేక్ పాషా ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎస్ఐ కుశకుమార్ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా వాహనాలను నడుపుకోవాలని సూచించారు. ప్రతి డ్రైవరు తమ ఆటోలకు సంబంధించి జిరాక్స్ కాపీలను బండ్లతోనే ఉంచుకోవాలని డ్రైవర్ లైసెన్సు విధిగా ఉండాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇన్సురెన్స్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆటోలలో నిబంధనలకు అనుగుణంగా సీటింగ్ కెపాసిటి ఉన్న మేరకు తీసుకోవాలన్నారు మద్యం సేవించి వాహనాలను నడపరాదని నిబంధనల మేరకు నడుచుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఆటో అడ్డా యూనియన్ అధ్యక్షులు ఎస్ కె పాషా, కార్యదర్శి రాజా, కోశాధికారి కిషోర్, చిన్న,రాజకొటి, నగేష్, రఫీ, మున్నా, లక్ష్మణ్ అహ్మద్, రవి, రాందాస్, శంకర్, శ్రీను పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఎంపివో

కారేపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త



సింగరేణి మండలం గాంధీనగర్ సెక్టార్ పరిధిలోగల కొము మ్రగూడెం అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపివో రాజారావు సందర్శించారు తల్లిపాల వారోత్సవాల సందర్భంగా కేంద్రంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఎంపివో మాట్లాడుతూ చిన్నారుల ఎదుగుదలకు తల్లిపాలు ఎంతోశ్రేష్టకరంగా ఉంటాయన్నారు పౌష్టికాహారం అందించటంతోపాటు పిల్లల ఎదుగుదల పాలపైనే ఆధారపడి ఉందన్నారు పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్య సూచనలకు అనుగుణంగా తెలుసుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు,చిన్నారులకు సంపూర్ణమైన పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ భద్రమ్మ, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, సూపర్వైజర్ సుభద్ర, అంగన్వాడీ టీచర్లు ఆదిలక్ష్మి, నాగమణి, పాల్గొన్నారు

## రంగమ్మకు నివాళులు అర్పించిన మదన్‌లాల్

వైరారూరల్, ఆగస్ట్01,ప్రభాతవార్త:



వైరా మండలం సిరిపురం గ్రామంలో అయినాల కనకరత్నం తల్లి అయినాల రంగమ్మ(90) చనిపోయిన విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ సోమవారం సిరిపురం వెళ్లి అయినాల రంగమ్మ భౌతికఖాయం వద్ద పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం అయినాల చిన్న రంగమ్మ నలుగురు కొడుకులు అయినాల తిరపయ్య, అయినాల చిన్న రామయ్య, అయినాల కనకరత్నం, అయినాల కృష్ణలను పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో శెట్టిపల్లి శ్రీనివాసరావు, గుంటుపల్లి మహేష్, మాదినేని ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, ముఖేష్, చప్పిడి శ్రీనివాసరావు, మోదుగు చంటి, నారపోగు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మై ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ నోటు పుస్తకాల పంపిణీ

*తల్లాడ, ఆగష్టు 1, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మై ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ వారి ఆద్వర్యంలో సోమవారం ప్రాధమిక పాఠశాల నిమ్మగూడెం, ప్రాధమిక పాఠశాల అన్నారుగూడెంలకు చెందిన రెండు వందల మంది విద్యార్ధినీ విద్యార్ధులకు నోటు పుస్తకాలను అందించారు. సుమారు 25వేల విలువైన 700 నోటు పుస్తకాలను, 300 పెన్నులు అందించారు. హైదరాబాద్ కేంద్రంగా వివిధ రంగాలలో స్తిరపడి మై ప్రెండ్స్ ఆర్గనైజేషన్ అనే స్వచ్ఛంధ సంస్త దా ్వరా



ప్రబుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు. పెన్నులు అందించడం అభినందనీయమన్నారు ఒక్కోక్క విద్యార్ధికి 4 నోటుపుస్తకాలు చొప్పున 800 నోటు పుస్తకాలు 20వేల రూపాయలతో అందించినందుకు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మై ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ బాద్యులు కట్టా చంద్రబాబు, నల్లమల వెంకట్, ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, సర్పంచ్ మారెళ్ల మమత, మండల విద్యాశాఖాధికారి నెమ్మకంటి దామోదరప్రసాద్, ఎంపిటిసి గోవిందు భాగ్యమ్మ, ప్రధానోపాధా ్యయులు బి రమేష్, పి సరోజిని , పోలూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు, పుల్లి వెంకటేశ్వర్లు, రాజకుమారి పాల్గొన్నారు. ప్రముఖ నా ్యయవాది వెల్లంపల్లి నరేంద్ర స్వరూప్, సతీష్, ఎన్ఆర్ఐ బాద్యులు నూతలపాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు

## దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేయాలి

*కూసుమంచి ఆగస్టు 1 ప్రభాతవార్త*



మండలంలోని దళితులకు 3 ఎకరాల భూమి పంపిణీ చేయాలని బీఎస్పీ పాలేరు అసెంబ్లీ ఇంఛార్జి బి.ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో ఉన్న ప్రభుత్వ భూములు గుర్తించి పేదలకు పంపిణీ చేయాలని సోమవారం తహశీల్దార్ మీనన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఉపేందర్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కూసుమంచి రెవెన్యూ పరిధిలోని నరసింహులగూడెం, పాలేరు రెవెన్యూ పరిధిలోని పాలేరు చెరువు చుట్టూ వందలాది ఎకరాల భూములను బడాబాబులు ఆక్రమించుకున్నారని వారిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి.వి.ఎఫ్.పాలేరు అసెంబ్లీ కన్వీనర్ శ్రీకాంత్, స్వేరో బచ్చలకూరి, కన్వీనర్ సాయిచరణ్, భద్రయ్య, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కందాళ



*తిరుమలాయపాలెం ఆగస్టు 1 ప్రభాతవార్త*

మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన పప్పుల సుధకర్ ద్వితీయ కుమార్తె అయిన పప్పుల దీప్తి ఇటీవల మృతి చెందటంతో సోమవారం ాసనసభ్యులు కందాల ఉపేందర్‌రెడ్డి పప్పుల దీప్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం అనారోగ్యంతో మృతిచెందిన చామకూరి గోపయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కలిపంచారు. చాకలి ఐలమ్మ భవన నిర్మాణాన్ని సందర్శించి రెండు లక్షల రూపాయలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ఛైర్మన్ చామకూర రాజు, ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు పరికపల్లి చంద్రశేఖర్, పసలతి ముత్తయ్య, మండల సోషల్ మీడియా కార్యదర్శి దూదిమెట్ల శ్రీనివాస్, చామకూరి శరత్, గోకినేపల్లి ఉపేందర్, గోకినేపల్లి శ్రీనివాస్, చామకూరి వెంకట్, చామకూరి చిట్టి, గోకినేపల్లి సత్యం, జక్కుల సురేష్, పాల్గొన్నారు.

## అర్హులైన వారు బూస్టర్‌డోస్‌ను తీసుకోవాలి

*కామేపల్లి, ఆగష్టు 1 ప్రభాతవార్త :*

అర్హులైన వారందరూ బూస్టర్‌డోస్‌ను తీసుకోవాలని కామేపల్లి సర్పంచ్ అజ్మీరా రాందాస్‌నాయక్, కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్ కోరారు.గోపాలపురం ఆరోగ్య ఉపకేంద్రంలోఏఎన్ఎం పాయం ఉషారాణి ఆధ్వర్యంలో కోవిడ్-19 బూస్టర్ వాక్సినేషన్ కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది.కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్ బూస్టర్‌డోస్ తీసుకున్నారు. సైడ్ డ్రైనేజీలో పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరిగిందని అన్నారు.సైడ్ డ్రైనేజీలో బ్లీచింగ్ చల్లడం జరిగిందని, పీహెచ్‌సీ వద్ద డ్రైనేజీపై ఉన్న ముళ్ళపొదళ్లను తొలగించడం జరిగిందన్నారు.హెల్త్ సబ్ సెంటర్‌కు మంచినీటి సదుపాయం కూడా కలిపించిన్నట్లు తెలిపారు.పెద్ద లచ్చతండాలో కొనసాగుతున్న సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించడం జరిగిందన్నారు.

## శివాలయం పునర్మిణానికి రూ.లక్ష విరాళం



*తల్లాడ, ఆగష్టు 1, ప్రభాతవార్త*

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పాత మిట్టపల్లిలో పనర్మిణానం చేస్తున్న మల్లికార్జున స్వామి ఆలయానికి గ్రామానికి చెందిన జినుగు గోపయ్య రూతమ్మ దంపతుల కుమారుడు జినుగు స్వామి-ఉమ వారి కుమార్తెలు సునంద, తేజస్వీని, లాస్యప్రియలు ఒక లక్షా నూటపదహారు రూపాయలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున స్వామి ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు

## ఇన్సురెన్స్ చెక్ అందచేసిన అయిలూరి

*తల్లాడ, ఆగష్టు 1, ప్రభాతవార్త*



తల్లాడ మండల పరిధిలోని కుర్నవల్లి సొసైటీలో ఇన్సు రెన్స్ కలిగి ఉండి ఇటీవల మరణించిన గొర్రెపాటి తిరుపతిరావు కుటుంబానికి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి సోమవారం 50వేల రూపాయల చెక్కును అందజేసారు సోమవారం ఇన్సు రెన్స్ చెక్కును తిరుపతిరావు భార్య వెంకట్రావమ్మకు సొసైటీ కార్యాలయంలో అందజేసారు. సొసైటీలో లోన్ తీసుకున్న ప్రతి సభ్యుడికి గ్రూపు ఇన్సు రెన్స్ సౌకర్యం ఉంటుందన్నారు రైతులందరూ సొసైటీలో లోన్ పొందటం ద్వారా ఇన్సూ రెన్స్ కలిగి ఉండవచ్చన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ చెక్‌ను అందజేసిన వారిలో సిఈవో ఒగ్గు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్ల దరఖాస్తుదారుల నివాసగృహాలు పరిశీలన



*కామేపల్లి, ఆగష్టు 1 ప్రభాతవార్త:*

సాతానిగూడెంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల కొరకు ధరఖాస్తు చేసిన వారి నివాస గృహాలను సోమవారం తాహాశీల్దార్ జి.కృష్ణ ఆధ్వర్యంలో రెవిన్యూ అధికారులు, సిబ్బంది క్షేత్రస్దాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా తాహాశీల్దార్ జి.కృష్ణ మాట్లాడుతూ...నిష్పక్షపాతంగా అర్హత కలిగిన ప్రతి లబ్దిదారునికి గ్రామసభ నిర్వహించి డ్రా పద్ధతిలో లబ్దిదారుల ఎంపిక చేసి ఇండ్లను కేటాయించటం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగమణి, ఆర్ఐ మౌనిక, వీఆర్వోలు జి.బాలాజీ, డి.బాలరాజు, బోలీషా, పంచాయితీ సెక్రటరీ అనిల్, సిబ్బంది రాములు, కె.రవి, సునీల్ తదితరులు పాల్గోన్నారు.




## ఓటర్ ఐడికి ఆధార్ అనుసంధానం ప్రారంభం

*కల్లూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయితీలలో ఓటర్ ఐడికి ఆధార్ అనుసంధానం ప్రారంభించినట్లు తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ తెలిపారు. కల్లూరు మండలంలోని 31 గ్రామపంచాయితీలలో 61 పోలింగ్ బూత్‌లలో బూత్‌స్థాయి అధికారులు ఓటర్ ఐడికి ఆధార్ అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. ఇంటింటికి వెళుతూ అర్హత గల 49 వేల 170 ఓటర్లకు గాను ఆధార్ అనుసంధానం గరుడ యాప్‌లో అనుసంధానం చేస్తున్నట్లుఉ తెలిపారు. త్వరితగతిన ఆయా గ్రామపంచాయితీలలో పూర్తి స్థాయిలో ఎప్పటికప్పుడు అంగన్‌వాడీలు, గ్రామపంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది చేస్తున్నట్లు ఆర్‌లు పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరితగతిన పూర్తి చేసి ఆన్‌లైన్లో పొందుపరచి నివేదిక పంపించనున్నట్లు తహశీల్దార్ వివరించారు. అదే విధంగా 17 సంవత్స రాలు పూర్తయి ఉన్న యువతీ యువకులకు ఓటు నమోదుకు దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తహశీల్దార్ ఓటర్లను కోరారు.

## వీఆర్ఏల సమ్మెతో స్థంభించిన కార్యకలాపాలు

*కల్లూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని రెవిన్యూ గ్రామ సహాయకులు సంఘం వారు సమ్మె గత కొద్ది రోజులు చేస్తున్నటువంటి రెవిన్యూ పరిధిలో ఉన్న కార్యకలాపాలు స్థంభించిపోయాయి. తహశీల్దార్ కార్యాలయం నుండి నోటీస్‌లు, ఆదేశాలు, విచారణలు, అక్రమ రవాణాలు, సమాచారాలు, వర్ష పు సమాచారం అన్నింటిని తహశీల్దార్ కార్యాలయ సమాచారాలు ప్రజల సమాచారాలు గత కొద్ది రోజులుగా సమ్మె వలన స్థంభించి పోయాయి. దీంతో ప్రజలు, అధికారులు ఇబ్బంది పడుతున్నారు. ప్రధా నంగా మండలంలో సమస్యలు నిలిచిపోవడం వలన ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని ఆర్ఐలో డివిజన్ పరిధిలోని ఐదు మండలాల తహశీ ల్దార్‌లో రెవిన్యూ సిబ్బంది ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణకు విన్నవించారు.

## నల్లమోతు కుటుంబాన్ని పరామర్శించిన కోటూరి



*పెనుబల్లి, ఆగష్టు 1, ప్రభాతవార్త*

మండల పరిధిలోని లింగగూడెం గ్రామానికి చెందిన కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లమోతు సురేష్ పెద్ద కర్మకు సోమవారం టీపీసీసీ అధికార ప్రతినిధి కోటూరి మానవతారాయ్ హాజరై సురేష్ చిత్రపటానికి పూల మాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసి సెంట్రల్ కౌన్సిల్ సెక్రటరి నాగేశ్వరరావు, సత్తుపల్లి సొసైటి వైస్ చైర్మన్ గాదె చెన్నకేశవరావు, ఐ. కృష్ణ, ఫజల్‌బాబా, బెజవాడ సాయి, చందు తదితరులున్నారు.

## వీఆర్ఏల నిరసన కార్యక్రమంలో వంటా వార్పు



*పెనుబల్లి, ఆగష్టు 1, ప్రభాతవార్త*

వీఆర్ఏలు సోమవారం వంటా వార్పు చేపట్టారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట టెంట్ ప్రక్కన వంట వండి, భోజనాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన తమ సమస్యలు పరిష్కరిం చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఎస్‌కె. సుభాని, మీరాసాహెబ్, నాగవేణి, హుస్సేన్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కందాళ విజయమ్మ ఆర్థిక సాయం



నేలకొండపల్లి, ఆగస్టు 1 (ప్రభాతవార్త): ఇటీవల నేలకొండపల్లి మండలంలోని మూటాపురం, రాజేశ్వరపురం, చెన్నారం, సుర్దేపల్లి, రామచంద్రాపురం, నేలకొండపల్లి, అనాసాగరం, గువ్వలగూడెం, కొత్తకొత్తూరు, భైరవునిపల్లి, పైనంపల్లి, చెరువుమాధారం, బుద్దారం, రాయగూడెం, అప్పలనర్సింహపురం, మంగాపురంతండా, నాచేపల్లి, ఆరెగూడెం, ఆచార్లగూడెం, కొర్లగూడెం గ్రామాలలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన 62 మంది మృతులకు గాను ఆయా కుటుంబాలను సోమవారం పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సతీమణి కందాళ విజయమ్మ పరామర్శించారు. మృతుల చిత్రపటముల వద్ద పూలు జల్లి ఘనంగా ఆమె నివాళులు అర్పించారు. వీరిలో 57 మంది మృతుల కుటుంబాలకు గాను ఒక్కో కుటుంబానికి రూ.10వేలు చొప్పున రూ.5లక్షల 70వేలు నగదు ఆర్థిక సహాయంను ఆమె అందించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి దనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, నేలకొండపల్లి, పైనంపల్లి, నాచేపల్లి పిఏసిఎస్‌ల అధ్యక్షులు కోటి సైదారెడ్డి, డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, తన్నీరు సత్యనారాయణ, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, నేలకొండపల్లి పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, మండల టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు, పట్టణ టిఆర్ఎస్ కార్యదర్శి గొలుసు రవి, శ్రీవెంకటేశ్వరస్వామి, శ్రీభీమేశ్వరస్వామి, శ్రీరాజగోపాలస్వామి, శ్రీఉత్తరేశ్వరస్వామి దేవాలయాల చైర్మన్లు రాయపూడి శ్రీనివాసరావు, బాజా నాగేశ్వరరావు, కూరాకుల నాగేశ్వరరావు, రాజపుత్ర శ్రీనివాస సింగ్, వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి మెంబర్‌లు, మండల టిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, వజ్జా శ్రీనివాసరావు, గుడిమళ్ళ మధు, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాలలో పెట్టాలి



నేలకొండపల్లి, ఆగస్టు 1 (ప్రభాతవార్త): న్యాయబద్ధమైన ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాలలో పెట్టాలని మాదిగ జర్నలిస్టుల ఫోరం (ఎంజేఎఫ్) జిల్లా నాయకుడు నూకల దానకర్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాలలో పెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్‌ల ఆధ్వర్యంలో ఆయా సంఘాల నాయకులు, కార్యకర్తలు నేలకొండపల్లిలోని పిఎస్ఆర్ సెంటర్ నందు చేపట్టిన రిలేనిరాహారదీక్షలు సోమవారం నాటికి పదమూడవ రోజుకు చేరాయి. అప్పలనర్సింహపురం గ్రామంకు చెందిన ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ సంఘాల నాయకులు, కార్యకర్తలు రిలేనిరాహారదీక్ష శిబిరంలో దీక్షలు చేపట్టారు. ఈ రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని ఎమ్మెస్పీ పాలేరు నియోజకవర్గం కోకన్వీనర్ పగిడికత్తుల ఈదయ్య ప్రారంభించారు. ఈ రిలే నిరాహారదీక్షకు ఎంజేఎఫ్ జిల్లా నాయకుడు నూకల దానకర్ణ, మండల ఎంజేఎఫ్ నేలకొండపల్లి మండల కన్వీనర్ తోళ్ళ బుచ్చాలు, కోకన్వీనర్ మేళ్ళచెరువు వెంకటేశ్వర్లు, జిల్లా, మండల నాయకులు చిర్రా ముక్కంటి, వడ్డమూడి వెంకటేశ్వర్లు తమ మద్దతుతో సంఘీభావంను తెలిపారు. ఈ రిలేనిరాహారదీక్ష శిబిరంలో అప్పలనర్సింహపురం గ్రామ ఎమ్మార్పీఎస్‌శాఖ అధ్యక్షుడు వెంపటి కిరణ్, ఉపాధ్యక్షుడు ఉపేందర్, సభ్యులు పేరాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ



నేలకొండపల్లి, ఆగస్టు 1 (ప్రభాతవార్త): ఇటీవల ఆచార్లగూడెం, నేలకొండపల్లి, నాచేపల్లి, రాయగూడెం గ్రామాలలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన మృతుల కుటంబాలను సోమవారం డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు, జిల్లా కాంగ్రేస్ నాయకుడు రాయల నాగేశ్వరరావు పరామర్శించారు. ఆయా గ్రామాలలో మృతుల చిత్రపటంల వద్ద వారు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలకు వారు తమ ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల కాంగ్రేస్ నాయకులు గుడిబోయిన వెంకటేశ్వర్లు, భూక్య చిన్నఆయక్, జిల్లపల్లి నాగేశ్వరరావు, సూరేపల్లి రవి, వడ్డే జగన్, నాగప్రసాదు, మందడి భుజంగరావు, మాగం సైదులు, యాతాకుల శ్రీనాథ్, బాలాజీ, సంతోష్ , నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు దుస్తులు,నోట్ పుస్తకాలు



కామేపల్లి, ఆగస్టు 1, (ప్రభాతవార్త : కామేపల్లి మండలం పొన్నెకల్లుకు చెందిన అక్షర నిర్మాణ్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మంచాల నాగరాజు,కోశాధికారి మంచాల నిర్మలరాజన్ అనాధ పిల్లలకు దుస్తులు,నోట్ పుస్తకాలను సోమవారం అందజేశారు.అనాధగా మారిన పిల్లలకు నోట్ బుక్‌లు, పెన్నులు, పెన్సిల్, బ్యాగ్‌లను అందజేశారు.గార్ల మండలం కొత్తపేట లో మణి అనే మహిళ మృతి చెందడంతో ఆమె కుమారుడు, కుమార్తె అనాధగా మారారని తాతయ్య వద్ద పోషించేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడం తమ దృష్టికి రావడంతో వారి వద్దకు వెళ్లి వాటిని వితరణగా అందించిన్నట్లు తెలిపారు.1వ,తరగతి నుండి 10వ,తరగతి వరకు పాఠశాల ఫీజుతో పాటు వారికి అవసరమైన దుస్తులు, నోట్ పుస్తకాలను ప్రతియేటా అందిస్తామని వారు తెలిపారు.అనాధ పిల్లలకు దుస్తులు,నోట్ పుస్తకాలను అందించిన్నందుకు నాగరాజు దంపతులను గ్రామస్తులుఅభినందించి వారి దాతృత్వాన్ని ప్రశంసించారు.

## కామేపల్లిలో విఆర్ఏలు వంటా వార్పు



కామేపల్లి, ఆగస్టు 2, (ప్రభాతవార్త : కామేపల్లిలో విఆర్ఏలు రిలే నిరాహార దీక్షల్లో భాగంగా సోమవారం తాహశీల్దార్ కార్యాలయం ఎదుట వంట వార్పు నిర్వహించారు.ఎనిమిదో రోజు విఆర్ఏలు నిర్వహించిన కార్యక్రమంకు రెవిన్యూ అధికారులు, విఆర్‌వోల జెఏసి సంఘీభావంను వ్యక్తం చేశారు.విఆర్ఏల సమస్యలను సత్వరమే పరిష్కరించి సర్కార్ చిత్తశుద్ధిని చాటుకోవాలి ఆ సంఘం మండల అధ్యక్షులు మానుకొండ సంపత్ డిమాండ్ చేశారు.

లేనియెడల ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.అనంతరం తాహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి,గ్రామస్తులకు భోజనాలు వడ్డించారు.ఈ కార్యక్రమంలో విఆర్ఏలుమోసం రవి,షాహిదా,శ్రీను, వెంకన్న ,బాన్‌సింగ్,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.




## వంటావార్పుతో నిరసన తెలిపిన విఆర్ఏలు



నేలకొండపల్లి, ఆగస్టు 1 (ప్రభాతవార్త): తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విఆర్ఏల జాయింట్ యాక్షన్ మండల కమిటీ ఆధ్వర్యంలో విఆర్ఏలు గత ఎనిమిది రోజులుగా నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం వంటావార్పు కార్యక్రమం చేపట్టిన తమ నిరసనను వ్యక్తం చేసారు. విఆర్ఏల సమ్మెకు మద్దతుగా నేలకొండపల్లి మండల తహసీల్దార్ దార ప్రసాదు, డిటి ఇమ్రాన్, ఆర్ఐ వెంకన్న వంటావార్పు కార్యక్రమంలో పాల్గొని విఆర్ఏలకు భోజనం వడ్డించారు. విఆర్ఏల పేస్కేల్ అమలు చేయాలని, అర్హత కల్గిన విఆర్ఏలకు పదోన్నతి ఇవ్వాలని, 55 ఏళ్ళు పైబడిన విఆర్ఏల వారసులకు ఉద్యోగం ఇస్తూ రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని విఆర్ఏలు నినాదాలు చేసారు. ఈ నిరవధిక సమ్మెలో విఆర్ఏల జాయింట్ యాక్షన్ కమిటి జిల్లా ఉపాధ్యక్షుడు దేశబోయిన నాగుల్‌మీరా, నేలకొండపల్లి మండల కమిటి అధ్యక్షుడు పసుపులేటి సైదులు, మండల నాయకులు సోందు, నరేష్, ఆదినారాయణ, కే.పుల్లయ్య, ఎం.సంతోష్‌కుమార్, కే.గురుస్వామి, పద్మ, శ్రీనివాసరావు, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు. ఈ నిరవధిక సమ్మెకు వైఎస్ఆర్‌సిపి జిల్లా, మండల నాయకులు పసుపులేటి సైదులు, బోయిన ఉపేందర్, నకిరికంటి సూర్యనారాయణ తమ మద్దతు సంఘీభావంను తెలిపారు.

## తూములలో పేరుకు పోయిన సిల్ట్‌ను తొలగించండి



నేలకొండపల్లి, ఆగస్టు 1 (ప్రభాతవార్త): చెరువుమాధారం గ్రామంలోని చెరువు నుంచి వెళ్ళే నక్కల తూము, మరతూము పంట కాలువలో పేరుకుపోయిన సిల్టును వెంటనే తొలగించి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి డిమాండ్ చేసారు. సోమవారం పూడిపోయిన నక్కల తూము, మరతూము కాలువలను పరిశీలించారు. రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడవర్తి నాగేశ్వరరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, ఎస్‌కే.మజీద్, రైతులు బ్రహ్మరెడ్డి, నర్సింహరావు, కొండ తిరుపతిరావు, మహమ్మద్, నవాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లీ పిల్లల వారోత్సవాలు

నేలకొండపల్లి, ఆగస్టు 1 (ప్రభాతవార్త):



తల్లీ పిల్లల వారోత్సవాలలో భాగంగా కోనాయిగూడెం గ్రామం నందు అంగన్‌వాడీ కేంద్రం టీచర్ వడ్లమూడి నాగమణి ఆధ్వర్యంలో సోమవారంవారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు పిల్లలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోనాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి బోళ్ళ వీరబాబు, ఏఎన్ఎం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి టిఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## -ప్రభుత్వ విప్ రేగా



*పినపాక ప్రభాతవార్త :*

జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. మండల పరిధిలోని ఏడూళ్ళబయ్యారం క్రాస్‌రోడ్డులో గల జీవీఆర్ ఫంక్షన్‌హాల్ నందు పినపాక పాత్రికేయుల సంక్షేమ సంఘం రిజిస్ట్రేషన్‌ను ప్రభుత్వ అధికారులు, జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి కేసిఆర్ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని, దేశంలో ఎక్కడా లేని విధంగా 100 కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలన్నారు. అపంతనం గోదావరి వరదల సమయంలో శక్తివంచన లేకుండా కృషి చేసిన మండల ప్రభుత్వ అధికారులను పాత్రికేయుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేగా కాంతారావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం పినపాక పాత్రికేయుల సంఘం నూతన కమిటీలో భాగంగా పినపాక పాత్రికేయుల సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా సనప భరత్, ప్రధాన కార్యదర్శిగా బిల్లా నాగేంద్రబాబు, కోశాధికారిగా కీసర సుధాకర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా బూరా శంకర్, గౌరవ సలహాదారుడుగా సిద్దెల హుస్సేన్, ఉపాధ్యక్షులుగా తోట గంగాధర్, సహాయ కార్యదర్శి శ్రీరాం బృహస్పది, కార్యవర్గ సభ్యులుగా కట్టా శ్రీనివాసరావు, మహేష్‌రెడ్డి, యాగంటి గంగాధర్‌రెడ్డి, బొల్లె నరేష్, దొడ్డి శ్రీనివాస్, సత్రపల్లి సారయ్య, అత్తె లక్ష్మణ్, వేముల మురళీకృష్ణ, గుమాస్ శంకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీకి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, తహసిల్దార్ విక్రంకుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీవో శ్రీనివాసరావు, ఏడూళ్ళ బయ్యారం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజగోపాల్, ఎస్సై టివిఆర్ సూరి, ఎఫ్ఆర్వో తేజస్వీ, పినపాక జానంపేట ప్రభుత్వ వైద్యులు శివకుమార్, వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఏఈ రవీందర్, పలు పార్టీల మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ అసిస్టెంట్లుగా సర్దుబాటు చేసిన వీఆర్‌వోలు తక్షణమే రిపోర్టు చేయాలి: కలెక్టర్

*భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*



వివిధ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్‌లుగా సర్దుబాటు చేసిన వీఆర్‌వోలు తక్షణమే ఆయా శాఖల ప్రధాన అధికారులకు రిపోర్టు చేయాలని కలెక్టర్ అనుదీప్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మన జిల్లాకు ఉన్న 220 మంది, ఖమ్మం జిల్లా నుంచి మన జిల్లాకు కేటాయించిన 59 మందిని మొత్తం 279 వీఆర్‌వోలకు వివిధ శాఖల్లో జూనియరన అసిస్టెంట్లుగా నియమించినట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2020 సంవత్సరంలో ప్రభుత్వం వీఆర్‌వో పోస్టులను రద్దు చేయగా వారందరినీ వివిధ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్‌లుగా నియమించినట్లు చెప్పారు. సిబ్బంది విధుల్లో చేరిన అంశంపై అధికారులు కలెక్టరేట్‌లో నివేదికలు ఇవ్వాలని కోరారు. మన జిల్లాలో 279 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మన జిల్లాలో ఉన్న 220 మంది వీఆర్‌వోలను కేటాయించామని, ఖమ్మం నుంచి జిల్లాకు కేటాయించిన 59 మందిని కూడా వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు కేటాయింపు చేసినట్లు చెప్పారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, పంచాయతీ రాజ్ ఈఈ సుధాకర్, ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ సులోచనరాణి, వైద్యాధికారి దయానందస్వామి, సంక్షేమ అధికారిణి వరలక్ష్మీలు పాల్గొన్నారు.

# భూమిలేకున్నా పాస్ పుస్తకం ఎలా ఇచ్చారు

## - రైతుబంధు తీసుకుంటున్న వ్యక్తిపై కేసు నమోదు చేయాలి
## - కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం
## - విలేఖరుల సమావేశంలో జేఏసీ నాయకులు



*చుంచుపల్లి, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*

30 ఏళ్ల క్రితం వేములపల్లి భాస్కర్ 16.24 ఎకరాల భూమిని ప్లాట్లుగా మలిచి అమ్ముకున్నాడని, అట్టి ప్లాట్లలో ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారని, ఈ 16.24 ఎకరాల భూమికి 2018 రెవెన్యూ, వ్యవసాయ అధికారులు వేములపల్లి రమేష్‌కు పట్టాపుస్తకం ఇచ్చి రైతుబంధు అమలు చేస్తున్నారని, రాజకీయ పలుకుబడితో అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నాడని, అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని జేఏసీ నాయకులు దుర్గారాశి వెంకన్న, పేరబోయిన నరసింహారావులు డిమాండన చేశారు. సోమవారం విద్యానగర్ పంచాయతీ బైపాస్‌రోడ్ సమీపంలోజరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత 30 ఏళ్ల క్రితమే వేములపల్లి రమేష్ తండ్రి వేముల భాస్కర్ తన 16 ఎకరాల 24 కుంటల భూమిని ప్లాట్లుగా మలిచి అమ్ముకున్నాడు. ప్రస్తుతం అదే సర్వే నంబర్‌లో ఉన్న 16 ఎకరాల 24 గుంటల భూమిలో ఉన్న ప్లాట్లలో ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారని, మరలా తండ్రి అమ్మిన భూమినే మరలా రాజకీయ అండదండలతో రమేష్ తన పేరున 2018లో పట్టా పొంది రైతుబంధు తీసుకుంటున్నాడని అన్నారు. రెవెన్యూ అధికారులు సర్వే చేయకుండా అమ్మిన భూమిలో ఇండ్లు నిర్మించుకున్న వాటిపై ఎలా పాస్ పుస్తకం ఇచ్చారని ప్రశ్నించారు. ఆ పాస్ పుస్తకాన్ని అడ్డుపెట్టుకొని సదరు రమేష్ తన తండ్రి నుంచి కొనుగోలు చేసిన వారిని బెదిరిస్తున్నాడని ఆరోపించారు. అక్రమంగా రైతుబంధు పొందుతున్న అతనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. అధికారులు నిజ నిర్ధారణ జరిపి కమిటీ వేసి చర్యలు తీసుకోవాలని, 2018 నుంచి ఇప్పటి వరకు ఏడాదికి రూ. 1.66 లక్షలు చొప్పున రూ.9 లక్షలను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. బొమ్మిడి మల్లికార్జున్, బలగం శ్రీధర్, ఎలక చందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

*ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 1*



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్టమైన ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాల కొరకు బృందాలను సిద్ధం చేయాలన్నారు. నిర్వహణకు కమిటీ ఏర్పాటు చేసి ఆగస్టు 10 కల్లా జాబితా సమర్పించాలన్నారు. అధికారులకు ఉత్తమ సేవా పురస్కారాల విషయంలో ఉత్తమ సేవలు, పారామీటర్స్‌లో సాధించిన ప్రగతిని ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. శాఖల శకటాలు, స్టాళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. వివిధ శాఖల పథకాలకు సంబంధించి యూనిట్ల గ్రౌండింగ్ పెద్దఎత్తున చేసేలా కార్యాచరణ చేయాలని, జాబితా ఆగస్టు 10 లోగా సమర్పించాలని ఆయన అన్నారు. లకారంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజాప్రతినిధులు, అతిథులకు ముందస్తుగా ఆహ్వానాలు అందాలని, ఆహ్వాన పత్రికను రూపొందించాలని ఆయన తెలిపారు. జిల్లాలో పండుగ వాతావరణం స్ఫూరించాలని కలెక్టర్ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు మొగిలి స్నేహలత, మధుసూధన్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తాళికట్టు "శ్రావణ" వేళ

## ఆగస్టు నెల 21 వరకే పెళ్లికి ముహూర్తాలు
## మొదలైన పెళ్లిసందడి

~~రఘునాథపాలెం ఆగస్టు 1 ప్రభాతవార్త:~~ ఆషాఢం ముగిసి శ్రావణమాసం రావటంతో పెళ్లిసందడి మొదలైంది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న శుభ ఘడియాలు రానే వచ్చేశాయి. ఆగస్టు నెలలో తెలుగు రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో వధూవరులు ఒక్కటి కానున్నారు. ఆగస్టు ఒకటి మొదలు మూడోవారం వరకు మంచి ముహూర్తాలు ఉండటంతో శుభకార్యాలకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జులై 31, ఆగస్టు 1, 3, 4, 5, 6, 7, 8, 10, 11, 12, 13, 16, 17, 20, 21 తేదీల్లో అధిక ముహూర్తాలు ఉన్నాయి. తర్వాత 4నెలల వరకు ఎదురు చూడాల్సి ఉండటంతో ఆగస్టులోనే పిల్లల పెళ్లిళ్లు చేసేందుకు తల్లిదండ్రులు సిద్ధమవుతున్నారు. 6వ తేదీ రాత్రి ముహూర్తాలు భారీగా ఉన్నాయి.

గతానికి భిన్నంగా: శ్రావణంలో కుదరకపోతే సాధారణంగా కార్తీకమాసంలో పెళ్లి ముహూర్తాలు పెట్టుకునే వారు. జులై, ఆగస్టులలో వానల భయంతో అక్టోబరు, నవంబరు నెలల్లో వచ్చే కార్తీకంలోని ముహూర్తాలకే ప్రాధాన్యమిచ్చేవారు. కానీ ఈసారి భిన్నమైన పరిస్థితి కార్తీక మాసంలో శుక్రమూఢాలు రావటంతో ముహూర్తాలు లేవని పురోహితులు చెబుతున్నారు. ఇప్పుడు కాకపోతే డిసెంబర్‌లో వచ్చే మార్గశిరం వరకు ఆగాల్సి ఉంటుందని చెబుతుండటంతో శ్రావణంలో తాళికట్టు శుభవేళ అంటున్నారు. 20, 21 తేదీల్లో అధికంగా పెళ్లిళ్లు ఉన్నాయని.. రోహిణీ నక్షత్రం ఎక్కువ మంది వధూవరులకు కలుస్తుందని పురోహితులు చెబుతున్నారు. ఈ మాసంలో తారాబలాలు బాగుండటంతో ఎక్కువ ముహూర్తాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు.

# పోగొట్టుకున్న బ్యాగును అప్పగించిన బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్

## సకాలంలో స్పందించినందుకు
## క్యాష్‌రివార్డ్‌ను అందజేసిన కమిషనర్

*ఖమ్మంక్రైం ఆగస్టు 1 ప్రభాతవార్త*



ఖమ్మం అర్బన్ మండలం అల్లీపురం గ్రామానికి చెందిన చెరుకూరి ఈశ్వరరావు అనే వ్యక్తి అనారోగ్యం కారణంగా సోమవారం వైద్య పరీక్షలకు వెళ్లి అనంతరం ఖమ్మం నుంచి అల్లీపురం గ్రామానికి వెళ్తుండగా అతనికి సంబంధించిన హ్యాండ్ బ్యాగ్ మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయిందని కొద్దిసేపటికి గ్రహించిన బాధితుడు వెంటనే డయల్ 100కు సమాచారం అందజేశారు. డయల్ 100 కాల్ సమాచారం అందుకున్న అర్బన్ పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు బాధితుడితో మాట్లాడి వివరాలు తీసుకొని అతను ప్రయాణించిన మార్గంలో వెతికి బ్యాగ్‌ను గుర్తించారు. అందులో విలువైన భూమి పత్రాలు, ఆరు గ్రాముల బంగారు పుస్తే, రెండువేల నగదు ఉన్నట్లు గుర్తించి బాధితుడికి అప్పగించారు. ఒక వ్యక్తి పోగొట్టుకున్న బ్యాగును సకాలంలో స్పందించి బ్యాగ్ అతనికి అప్పగించిన కానిస్టేబుల్‌కు పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ క్యాష్ రివార్డ్‌ను అందజేసి అభినందనలు తెలిపారు. పోగొట్టుకున్న బ్యాగును తిరిగి ఇచ్చిన కానిస్టేబుల్‌కు భాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఈ నెల 4వ తేదీన జాబ్‌మేళా

## -ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

*భద్రాచలం, ప్రభాతవార్త :*

ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం మరియు భద్రాద్రికొత్తగూడెం జిల్లాల పరిధిలో గల 15వ తారీఖున భద్రాచలంలో నిర్వహించే జాబ్ మేళా భారీ వర్షాల కారణంగా మరియు వరదల వలన వాయిదా వేయడం జరిగిందని మరల అదే జాబ్ మేళా ఈ నెల 4వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పొట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ ద్వారా నిర్వాహిస్తున్న ఈ జాబ్ మేళాలో పదో తరగతి నుండి డిగ్రీ/బీటెక్ చదివిన వారి కోసం ప్రైవేటు ఉద్యోగాలకు పదివేల నుండి 20 వేల రూపాయల వేతనంతో 15 కంపెనీల ద్వారా సుమారు 2000 ఖాళీలతో నిర్వహిస్తున్నందున గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆసక్తి గల అభ్యర్థులకు కావలసిన అర్హతలు పదవ తరగతి నుండి డిగ్రీ/బీటెక్ చదివినవారు వయసు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయసు గలవారు విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు జిరాక్స్, సర్టిఫికెట్లతో తేదీ 4.8.2022న, ఉదయం 9 గంటలకు ఐటిడిఎ భద్రాచలం ప్రాంగణంలో గల గిరిజన భవనం (హౌసింగ్ గెస్ట్ హౌస్) పక్కన నందు ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆయన తెలిపారు.